


Regd. No. VJ/057/2006-2008 RNI No. 321106/76
LICENCED TO POST WITHOUT PRE-PAYMENT
PMG/VJ/PWPP/9/2006-2008 dtd/8-3-2006 at Vijayawada-10

"తండ్రి లేని వారి యెడల వాత్సల్యము చూపువాడవు నీవే". హోషేయ 14:3
"దిక్కులేని వారందరికి న్యాయము జరుగునట్లు న్యాయము జరుగునట్లు
నీ నోరు తెరువుము". సామెతలు 31:9

# లిటిల్ ఏంజిల్స్ హోమ్ (అనాథ, పేద పిల్లల ఆశ్రమము)



శ్రేష్ఠమైన ఈ చిన్న పిల్లల పరిచర్యకోసం మీ వ్యక్తిగత, కుటుంబ, సంఘ ప్రార్థనలు కోరుతున్నాము. వీరి కోసం ప్రార్థించండి. ఒక బిడ్డను మీరు పోషించగలిగితే వారికయ్యే ఖర్చును ప్రతినెలా మీరు పంప వచ్చును. దయచేసి ప్రార్థించండి. దేవుడు మిమ్ములను ప్రేరేపిస్తే మీ సేవాకానుకలు పంపి సహకరించండి.

గమనిక :
చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు **SPANDANA** పేరు మీద పంపాలి. మీ విరాళము అందగానే మీకు ఉత్తరము రాస్తాము. మీకు ఉత్తరం అందకపోతే మీరు పంపిన కానుక మాకు అందలేదని గుర్తించండి.



వివరాలకు :
డా॥ దేవ
లిటిల్ ఏంజిల్స్ హోమ్
పోస్టుబాక్స్: 415, విజయవాడ - 520 002.
ఫోన్ : (0866) 2539 547, 2539 549



యేసు ప్రభువు కొండమీద ప్రసంగం చేసిన స్థలములో నిర్మించబడిన దేవాలయము. ఈ సంఘానికి “ధన్యతల సంఘము” అని పేరు


శ్రీమతి గ్రేస్ విజయ గారి మరో అద్భుత రచన

# పవిత్ర యెరూషలేము సందర్శన

ఈ మధ్యనే యెరూషలేమును దర్శించిన శ్రీ సుందరరావు గారు, శ్రీమతి గ్రేస్ విజయగారు తమ ఆధ్యాత్మిక అనుభవాలను ఈ గ్రంధంలో వివరించటం మాత్రమే కాకుండా యెరూషలేమును దర్శించలేని అనేకమందిని దృష్టిలో ఉంచుకుని తాము చూచిన యెరూషలేమును కళ్లకు కట్టినట్టు వర్ణించి మీ ఆత్మీయ క్షేమంకోసం అందిస్తున్న ఈ గ్రంధాన్ని మీలో ప్రతిఒక్కరూ తప్పక చదవాలి, మీ స్నేహితులు బంధువుల చేత చదివించాలి. మనం బైబిలులో చదువుతున్న యెరూషలేములోని అందమైన చిత్రాలు, మల్టీకలర్‌లో చూడముచ్చటగా ముద్రించబడి, పాఠకులకు నిజంగా యెరూషలేమునే సందర్శిస్తున్నామా అనే అనుభూతిని కలిగిస్తుందీ గ్రంధం. సుమారు 230 పేజీలతో 1, 8 క్రౌను సైజులో ఉండే ఈ గ్రంధం మీద వ్యాపారం చేసి లాభాలు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గాక, మీ ఆధ్యాత్మిక ఆశీర్వాదాల కోసం శ్రీమతి గ్రేస్ విజయగారి కుటుంబ సభ్యుల సహకారంతో, ప్రింటింగ్ ఖర్చుల ధరకే మీకు అందించబడుతుంది.

కేవలం రు.50 (మాత్రమే) రిజిస్టరుపోస్టులో కావాలంటే
మరో రు.15 అదనంగా పంపాలి.

స్పందన,
దుర్గాగ్రహారం, విజయవాడ-2





31 1976 - 2007 సంవత్సరాలుగా దేవుని అపార కృపలో

# స్పందన

ఆధ్యాత్మిక మాస పత్రిక

*The largest circulated Telugu Spiritual monthly since 31 years*

సెప్టెంబరు 2007 | సంపుటి 31 | సంచిక 9

వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు : ఆచార్య ఆరార్కే మూర్తి
ప్రచురణకర్త, సంపాదకులు : డా॥ దేవసహాయం దండల
గౌరవ సంపాదకులు : డా॥ జ్ఞాన భాస్కర్
సంపాదక వర్గం : బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, రెవ. కె.జాన్‌మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్, బ్రదర్ ఆర్. భూషణం
సహాయ సంపాదకులు : బ్రదర్ డి. ఎఫ్రాయిం, బ్రదర్ డేవిడ్ అబ్రహాం


## ఈ సంచికలో...


కుటుంబం
బలమైన పునాది
యౌవనుడా!
క్లుప్త ప్రసంగాలు
పోషించే దేవుడు
పిసినారి పిచ్చయ్య
సర్వోత్తమయిన ప్రేమ
బైబిలు సిద్ధాంత సత్యాలు
చర్చా వేదిక
గ.ను. క


## చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $ 20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |
| పోషక సభ్యత్వం | రూ. 100 (ప్రతినెల) | $ 20 |

పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన SPANDANA పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి.


స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక
పోస్టు బాక్స్: 415, గార్లపాటివారి వీధి, దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002
ఫోన్స్ : 0866 - 2456547 E-mail: read_spandana@yahoo.com

Founder & Chief Editor : **Acharya R.R.K.Murthy**
Printed, Published and owned by **DEVASAHAYAM DANDALA**
Printed at **Bhavana Offset Printers** for **SPANDANA GRAPHICS**, published from # 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.




# స్పందన - ప్రతి స్పందన

**ప్రార్థన :**

స్పందన నా ఆధ్యాత్మిక జీవితమునకు చాలా తోడ్పడుచున్నది. నా మనస్సును ధృడ పర్చుచున్నది. స్పందన నన్ను స్పందింపచేస్తు నాకు కల్గిన సమస్యలు గూర్చి ప్రభు సన్నిధిలో బలంగా ప్రార్థించి ప్రతిఫలం పొందుకునే ప్రార్థనపరురాలిగా తీర్చిదిద్దింది. నాలో ధైర్యము నిల్పింది అందుకై మీకు నా హృదయపూర్వక వందనాలు. నా కొరకు ప్రార్థించ గలరు.

**- ప్రిస్కిల్ల, జంగారెడ్డిగూడెం**

**ఆశీర్వాదముగా :**

మీరు ప్రచురిస్తున్న స్పందన పత్రిక మాకు ఎంతో ఆత్మీయ, సంఘ సహవాస ఆశీర్వాదాలను అందిస్తుంది. మీ ప్రసంగాలు మాకు, మా కుటుంబములకు చాలా ఆశీర్వాదముగా, ఆనందకరముగా ఉన్నాయి. మా కుటుంబ సమస్యల కొరకు ప్రార్థించ గలరు.

**-యం. రోజాకుమారి, మల్లేశ్వరం**

**ఆధ్యాత్మికత నింపింది :**

స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక వారికి వందనాలు. మీ పత్రిక ప్రతి ఒకటి చదివాను. అందులో విషయాలు నా జీవితములో ఆధ్యాత్మికత నింపింది. దయచేసి మీ పత్రిక పంపండి. చదివి నేను ఆత్మీయంగా బలపడాలని ఆశిస్తున్నాను.

**-బి. యెషయా, జమ్ములమడుగు**

**మేలుకొల్పుగా :**

స్పందన ఆధ్యాత్మిక పత్రిక ప్రధాన సంపాదకులైన ఆచార్య ఆరార్కే మూర్తి గార్కి, ప్రచురణ, సంపాదకులు డా॥ దేవసహాయం గార్కి మా వందనాలు. స్పందన ఆధ్యాత్మిక పత్రిక ఎంతో మేలుకొల్పుగా ఉన్నది. మేము ప్రభువులో బలపడునట్లు వ్రాస్తున్న ఆధ్యాత్మిక ప్రచురణ మాటలకై మీకు మా వందనాలు. గ.ను.క. ఎంతో ఉత్సాహంగా ఉంది ఈ సారి ప్రభుదయ వల్ల అన్ని పూరించి పంపు చున్నాము. దయచేసి స్వీకరించగలరు. మా కుటుంబము కొరకు ప్రార్థించగలరు.

**- యం. సంపతి, చేగుంట**

**ఆధ్యాత్మిక ప్రమాణాలు :**

స్పందన పత్రిక చదువుచున్నప్పుడు ఆధ్యాత్మిక ప్రమాణాలు ఎన్నో నేర్చుకోగలుగు తున్నాము. ఒక అంశం మీద మీరు వ్రాస్తున్న వ్యాసాలు మా ఆధ్యాత్మిక జీవితాల కెంతో ఆశీర్వాదకరంగా ఉన్నాయి.

**-యం. గాబ్రియేలు, రాయగడ**

**ఆధ్యాత్మిక మేలులు :**

స్పందన పత్రిక మాకెంతో ఆధ్యాత్మిక మేలులులను చేకూరుస్తుంది. గ.ను.క. వలన ఎంతో అభివృద్ధి చెందుతున్నాము. సత్యవంత్ మరియ తేజశ్రీల చదువుల కొరకు, నా భర్త రక్షణ కొరకు ప్రార్థించగలరు.

**-వి. యల్. నరసమ్మ, విస్సన్నపేట**



సంపాదకీయం

# మనగమ్యం

క్రైస్తవ్యం అంటే ఒక వ్యక్తిలో దేవుడు ఆరంభించిన సత్క్రియ. ఉద్యమం. ప్రభువు తిరిగి వచ్చే వరకూ కొనసాగే దివ్య ప్రక్రియ. క్రైస్తవం మతం కానేకాదు. ఇందులో నిర్జీవ మతాచారాలు లేనేలేవు.

క్రైస్తవుల పౌరసత్వం పరలోకంలో వుంది. అక్కణ్నుంచి ఆయన వొస్తాడని కనిపెట్టుకుని వున్నాము. ఆయన వస్తే మన దీనశరీరాలు ఆయన మహిమ శరీరంతో సమానంగా మారుతాయి. తొట్రిల్లకుండా ఆయన మనల్ని కాపాడుతాడు. మనమాయన ఎదుట ఆనందంతో నిర్దోషులమై నిలబడతాము. ఆయన సన్నిధిలో మనకు మహిమానందం. మనకు అతిశయకిరీటం ఆయన మహిమ ప్రత్యక్షం కోసం ఎదురు చూస్తున్నాము. స్వస్థబుద్ధి, నీతి, భక్తి కలిగి జీవిస్తాము. సువార్త మనలో ఫలించి, వ్యాపించాలి. యేసుని నమ్మి ఆయనకు సన్నిహితులమై ఆయనకే మనదంతా అప్పగించాము. క్రీస్తునందు అంతా భద్రత! క్షేమం! సురక్షితం. మన భక్తి నిరీక్షణాత్మకం. నిత్య జీవప్రదం.

మన అనుభవ జ్ఞానం సత్యం మీద ఆధారపడింది. మన జీవం క్రీస్తునందే వున్నది. యేసు నామమందే జీవప్రాప్తి. మన వనరులన్నీ యేసునందే వున్నాయి. ఆయన యందే సర్వ సమృద్ధి. బహు ముఖమైన కృప క్రీస్తునందే మన పట్ల విస్తరిస్తుంది. మన ధ్యేయం, గమ్యం. యేసు క్రీస్తే. దేవునికి స్తోత్రం!

క్రీస్తునందు
మీ
**ఆరార్కే**

**ప్రత్యేక గమనిక - స్పందన సం॥ చందా సుమారుగా రు. 200 ఖర్చు అవుతుంది. కాని అందరికి అందుబాటులో ఉంచాలని గత అనేక సం॥రాలుగా కేవలం రు.100 లుగానే ఉంచాము. చందాకు మించి మీరు పంపేకానుకలు దేవుని మహిమార్థమై వినియోగింపబడుతాయి. సహకరించండి. దీవించబడండి.**

క్రీస్తునందు ప్రియపాఠకులకు,

సెప్టెంబరు మాసపు శుభాకాంక్షలు యెషయా 30.18తో చెబుతున్నాను.

**మీ యందు దయచూప వలెనని యెహోవా ఆలస్యము చేయుచున్నాడు. మిమ్మును కరుణింపవలెనని ఆయన నిలువబడి యున్నాడు. ఆయన నిమిత్తము కనిపెట్టుకొనువారందరును ధన్యులు.**

కొన్ని సార్లు మన జీవితంలో జరక్కూడని సంగతులు మనకు జరుగుతుంటాయి. అనుకున్నవి అనుకున్నట్టు జరగవు. కొన్ని సార్లు మనం బాగా నమ్మినవారే మనల్ని మోసం చేస్తుంటారు. చాలా కష్టపడి పనిచేశావు కాని నీకివ్వాల్సిన స్థానం ఆఫీసులో నీకు రాలేదు. జీవితంలో అన్నీ మంచే జరగవు. అయితే మీకో శుభవార్త ఏమంటే జీవితంలో అన్నీ మంచే జరుగకపోయినా, మంచివాడు, నమ్మదగిన దేవుడు మనకున్నాడు. మన దేవుడు న్యాయవంతుడైన దేవుడు. నీకు జరిగిన ప్రతి అన్యాయాన్ని నీ దేవుడు చూస్తూనేఉన్నాడు. నిన్ను గాయపరిచిన ప్రతి మనిషిగురించి, నీవు వెళ్లిన కష్ట పరిస్థితుల గురించి నీ దేవునికి తెలుసు. అయితే నీవింకా నమ్మకంతోనే విసుగక దేవునిలో ఉంటే ఆయన నీకు వాగ్ధాన మిస్తున్నాడు. నీకు జరిగిన ప్రతి అన్యాయానికి ఆయన రెట్టింపు ఘనతనిస్తాడు.యెషయ 61.7 నీకు జరిగిన ప్రతి కీడును నీ మీదికి శత్రువు తీసుకరావాలని ప్రయత్నించే ప్రతి శాపాన్ని ఆయన ఆశీర్వాదముగా మార్చగలిగిన దేవుడు. ద్వితి 24. 4. హల్లెలూయా! పైన మనం చదువుకున్న దేవుని వాక్య వాగ్ధానం ప్రకారం దేవుడు నీకోసమే నిలువబడియున్నాడు. నీకు తెలియకుండానే మీ మేలుకోసమే దేవుడు నీ పక్షంగా పనిచేస్తున్నాడు. దేవుణ్ని ఎల్లవేళలా స్తుతించే వారముగా ఉండాలి. నీ విషయంలో దేవుడు తప్పక కరుణిస్తాడు.

ఫిలిప్పీ 4.4 మనమెన్నడూ మరువరాని వచనం. ప్రతి విశ్వాసికి ఆజ్ఞలాంటిదీ వచనం. దేవుని బిడ్డలు ప్రతిపరిస్థితుల్లో సంతోషించేవారుగా ఉండాలి. మా ప్రియపాఠకులు బాగా గుర్తుంచుకోండి ప్రభువునందు మీరు ఆనందించే వారయితే విజయానికి ద్వారాలు తెరచిన వారవుతారు. నీవు ఆనందిస్తూ ప్రభువును ఆరాధిస్తూ ఉంటే – నా సమస్యలకంటే నా దేవుడు గొప్పవాడు అని నీవు వెల్లడి చేస్తున్నావు. దేవుని యందు నేను విశ్వాసముంచుతున్నాను అని వెల్లడి చేస్తున్నావు! "నేను ఆనందించే పరిస్థితిలో లేను కదా నేనెలా ఆనందించగలను?" అని నీవు ఆలోచిస్తూ ఉండొచ్చు. దేవుని వాక్యంలోని సంఘటన ఒకటి మీదృష్టికి తెస్తాను. అపో. కార్య 16 అధ్యాయాన్ని ధ్యానిస్తే పౌలు, సీలలు చెరసాలలో, శ్రమలలో ఉండి కూడా ప్రభువును స్తుతించారు. అద్భుతాలు అనుభవించారు. షద్రకు, మెషాకు అబెద్నగోలు అగ్నిలో సహితం ఆనందించగా ప్రభువే వారితోకూడా ఉన్నాడు. కీర్తన 103 లో దావీదు అంటున్నాడు "నా ప్రాణమా, యెహోవాను సన్నుతించు. ఆయన చేసిన మేలులో దేనిని మరువకు".



ఓ సారి ఓ యువకుడు ఎండలో నడిచి వెడుతున్నాడు, కాళ్లకు చెప్పులు లేవు కాళ్లు కాలుతున్నాయి. చెప్పులు లేవని దేవుడిమీద సణుక్కుంటూ వెడుతున్నాడు. అలా వెడుతూ ఉండగా తనకు ఎదురుగా కాళ్లులేని కుంటివాడు ఒకతను కనిపించాడు. వెంటనే అతని మనసులో ఒక ఫ్లాష్‌లాగా ఒ ఆలోచన – "అయ్యో, నేను కాళ్లకు చెప్పులు లేవని బాధపడుతున్నానే ఈతనికి అస్సలు కాళ్లేలేవు అతనికంటే నేను ఎంత అదృష్టవంతుణ్ని!" అంతే తెలియకుండానే అతని కళ్లవెంట నీళ్లు జలజల రాలాయి. ప్రభూ, నన్ను క్షమించు! అని చిన్న ప్రార్ధన గుండెలోతుల్లోనుండి వస్తుంటే అమితమైన ఆనందం తన హృదయమంతా నిండింది.

ఎప్పుడైతే మనము ఆనందించటానికి తీర్మానించుకుంటామో దేవుడు మన పక్షంగా అత్యంత అద్భుతాలు, సూచక క్రియలు జరిగిస్తాడు. యెహోవా కొరకు ఎదురుచూసేవారు నూతన బలం పొందుతారు.యెషయ 40.31 అలా అనుదిన జీవితంలో నీవు విజయవంతమైన వ్యక్తిగా జీవించ గలుగుతావు. దైవాశీస్సులు.

క్రీస్తునందు మీ సోదరుడు **దేవసహాయం దండల**

---

## ఆగష్టు నెల గ.ను.క ఆల్‌కరెక్టుగా జవాబులు వ్రాసిన వారిపేర్లు

యం. సంపతి– చేగుంట, కె. సమూవేలు –తాడేపల్లిగూడెం,కె. శశీల్య, వై. ఎస్తేరమ్మ, వై. మాణిక్యం –కంచికచర్ల, కె. విజయ –తెనాలి, ఫెయిత్ రాజామణి– మైలవరం,టి. శాంతిరత్నం– ఏలూరు, దబ్బా మార్తమ్మ– తూ॥గో॥జిల్లా, బి. ఆనీమేరి, కె. విమల, డి. షాలేముకుమారి– హైదారాబాద్, పి. మరియమ్మ– గుంటూరు, వి. జడ్సన్– అమీనాపురం,టి. సుగుణమార్కు– వరంగల్,పి. యస్. భాగ్యవతమ్మ,హెచ్. సరళమ్మ– గిద్ధలూరు, యం. ఝాన్సీశాంతకుమార్– హన్మకొండ, ప్రేమరత్నమ్మ– ప్యాపిలి, ఐ. జెర్మియా– ఖమ్మం,హెచ్. ఫ్లారెన్సమ్మ –చిన్నదోర్నాల, సి హెచ్. కస్తూరిభాయి– చీరాల, టి. ఎ. భాస్కరరావు– చిలమత్తూరు, కె. విమల– కొత్తవలస, లతామంగేష్కర్– మోదుకూరు,జి. రిబ్కమ్మ, జి. పాల్– కలశపాడు, జి. సునీల్‌కుమార్– విజయనగరం, బాప్టిస్ట్– కృష్ణాజిల్లా, యం. రోజమ్మ– యర్రగుంట్ల, ఎ. మునిరాజు– కడప, వి. ఫ్లారెన్స్– దొండపాడు, రూతు ఆమోసు– కనిగిరి, యన్. సత్యవతి –తూ॥గో॥జిల్లా, ఎస్. ఎఫ్. కస్తూరిభాయి, శ్రీమతి సునంద యేసుపాదం, ఆర్. యం. విజయకుమారి– మదనపల్లె, యం. స్వర్ణలత ఏంజల్– కర్నూలు, జి. విమల ప్రభావతమ్మ, జి. యస్. సునీతరావు, జి. కె. యల్. సుగుణమ్మ, వి. జి. జయమణెమ్మ– బద్వేల్, పుష్పమ్మ మైఖేల్, భారతి దేవప్రియం– కడప,జయమ్మ లాబాను,కె. చిట్టెమ్మ– గుంతకల్లు, జె. ప్రసాదరావు– గోకవరం,శ్రీమతి సంపతిపీటర్– పర్కాల, డి. సుందర్‌రాజన్– కుప్పం,శ్రీమతి దీనా క్రిష్టఫర్, బి. కెంపురత్నకుమారి, కె. కనకమ్మ– హన్మకొండ,యం. మేరి –కె. కొత్తపాడు,బి. ఐజయ్య, యం. లీలమ్మ– జమ్మలమడుగు,అనూష, మరియమ్మ–యనమలకుదురు, పి. దేవదానము –నంద్యాల, నిరీక్షణకుమార్ –ప్రకాశంజిల్లా, లక్ష్మినరసమ్మ–విస్సన్నపేట,వి. ప్రసూనాంబ రామకృష్ణ –గుంటుపల్లి,జేన్ ఆనంద్–డోన్, యన్. అరుణకుమారి –గిద్దలూరు,పి. డి. కుమారి –విజయవాడ,

**ఒక్క తప్పుతో వ్రాసినవారు:** జంపా కోమలదేవి –విజయవాడ,యం. జె. ఇవాంజిలిన్– గాజువాక,జె. ప్రశాంతి –తిరుపతి,థెరిస్సాగ్రేస్ –పోలసానిపల్లి,యు. ఎస్. పురుషోత్తం –తాడిపత్రి,



ఈ మాసపు ప్రసంగం

# కుటుంబం

ఆచార్య ఆరార్కె మూర్తి

***నేటి సగటు క్రైస్తవ కుటుంబాలలో ఉజ్జీవపు అక్కర ఎంతైనా వుంది. కుటుంబాలలో ప్రార్ధనా బలిపీఠాలు ఖాళీగా వుండటం విచారకరం. విషాదకరం. కుటుంబం దేవుని రాజ్యంలో చిన్న "యూనిట్"***

**ఏదెనుతోట :-**

ప్రధమ మానవుడు ఆదామును జ్ఞాపకం చేసుకోండి. ఆదాము దంపతులు దేవునికి లోబడి, దేవునికి ప్రతినిధులై జీవించాల్సి వుంది. వారిద్దరు ఒకరికొకరు లోబడాలి. అదే సమయంలో యిద్దరూ దేవునికి లోబడాలి. ప్రధమ మానవ కుటుంబంలో శాంతి వుంది. ప్రేమ, పొందిక, సయోధ్య, సదవగాహన వున్నాయి.

**సర్పం కుయుక్తి :-**

ఒక రోజు సర్పం ఆ యింట్లో చొరబడింది. సర్పంతోపాటు పాపం ఆ యింట్లో ప్రవేశించింది. భార్యా భర్తలిద్దరూ దేవునితో సావాసం పోగొట్టుకున్నారు. దాంతో వారి పరస్పర - సహవాసం కూడా పాడై పోయింది. వారిద్దరూ ఎవరికి వారే అయిపొయ్యారు. తమకు తామే దేవుడై కూచున్నారు. అసలు దేవుణ్ని కోల్పోయారు.

**స్వార్ధం :-**

పరమార్ధమై జీవించటానికి బదులు స్వార్ధం వారిని నింపివేసింది. ఫలితంగా, ద్వేషం, అసూయ, అసహనం చోటు చేసుకున్నాయి. ఆ కుటుంబాన్ని పాపం ఏలింది. అంచేత స్వార్ధం కేంద్రితమైన కుటుంబమే పాపానికి వుత్పత్తి స్థానమవుతుంది. కుటుంబానికి ఉజ్జీవం ఈ రోజున ఎంతో అవసరమని ఘంటా కంఠంతో చెబుతున్నాను. కుటుంబంలో పాపం గూడుకట్టుకుని వుంటే తద్వారా సంఘాలు, దేశం, ప్రపంచం గూడా చెడిపోయే ప్రమాదం వుంది.

**ఉజ్జీవమంటే :-**

నిర్జీవ స్థితిలో వున్న హృదయాలలోకి నూతన జీవం ప్రవహించటమే ఉజ్జీవం. మరో నిర్వచనం. ఉజ్జీవం దేవుని జీవం. యేసు జీవం. ఈ జీవం మనల్ని నింపాలి. మన గుండా జీవనది ప్రవహించాలి.





దేవునికి మనకు, యితరులకు మధ్య ఏ విధమైన ఆటంకాలు, పొరపొచ్చాలు వుండకూడదు. అందుకే నేను చెప్పేది కుటుంబంలోనే ఉజ్జీవం ఆరంభం కావాలి. కుటుంబ హృదయంలో నించి దేవుని జీవం పెల్లుబకాలి. ఉరకలు వెయ్యాలి.

**సంబంధాలు :-**

కుటుంబ సంబంధాలలో వుజ్జీవం కనిపించాలి. ఒకరొకరితో దాపరికం లేకుండా ప్రతి విషయం చెప్పుకొని పంచుకోగలగాలి. ఆదాము హవ్వలు దేవుడినుంచి దాక్కోవాలని చూచారు. పాపం చేతనే, యిలాంటి విపరిణామం కలిగింది. ఆదాము మనసులో ఏముందో హవ్వకు తెలియదు. హవ్వ ఆలోచనలు ఆదాముకు తెలియవు. దేవుడినుండి ఏదైనా దాచి పెట్టాలనుకునే వారు పరస్పరం అనేక విషయాలు ఒకర్నుంచి ఒకరు దాచిపెట్టటం జరుగుతుంది. ముసుకులు వేసుకుని బతకటం పాపపు లక్షణం. నిజాయితీ లోపించిన బతుకులు యిలానే తయారవుతాయి. చీకట్లో నడవటమంటే యిదే. చీకటి దాచిపెడుతుంది. వెలుగు బయలుపరుస్తుంది.

**ప్రేమ :-**

కుటుంబంలో ప్రతి ఒక్కరూ ప్రేమ సంబంధాలు కలిగి జీవించాలి. ప్రేమ అంటే ఏమిటనుకున్నారు? ప్రేమ కేవలం మానసిక భావాలకే పరిమితమా? ప్రేమంటే ఒకరంటే ఒకరికి కలిగే వాంఛనా? మొదటి కొరింథి 13 అధ్యాయం మననం చేసుకోండి. ఇది ప్రేమ కావ్యం. ఇందులోని ప్రేమ అసలైన సిసలైన ప్రేమ. దానికి భిన్నమైనది ద్వేషం. ప్రేమ దీర్ఘకాలం సహిస్తుంది. ఉప్పొంగదు. ప్రేమలో డంబాచారం వుండదు. అపకారం మనసులో వుంచుకోదు. ఇలాంటి లక్షణాలు కుటుంబాలలో వున్నాయా చెప్పండి. కుటుంబ సభ్యులలో అసహనం ఎక్కువవుతోంది. భార్యాభర్తలు పరస్పర మత్సరంతో నిండిపోతున్నారు. తల్లిదండ్రులు గూడా పిల్లలపట్ల మత్సరం చూపవచ్చు. అక్క చెల్లెండ్లు, అన్నదమ్ములలో గూడా యిలాంటి వైఖరులు వుండొచ్చు. అమర్యాదగా ప్రవర్తించటం ప్రేమరాహిత్యమే! ఉప్పొంగిపోవటం ప్రేమ అనిపించుకోదు. స్వాతిశయం, స్వాత్కర్ష ప్రేమకు విరుద్ధగుణాలు అసహనంలో ద్వేషం వుంది. అసూయలో ద్వేషం వుంది. స్వాతిశయంలో ద్వేషం వుంది. ఉరినే కోప్పడటంలో గూడా ద్వేషం వుంది. ద్వేషం పాపమే! వెలుగులో వున్నానంటూ, సోదరుణ్ని ద్వేషించేవాడు చీకట్లో వున్నాడని అర్ధం.

**ఉజ్జీవం వచ్చితీరాలి :-**

కుటుంబంలోకి ఉజ్జీవం రావాలంటే యిలాంటి పాపాలను పసికట్టి రూపుమాపాలి.. పాపాన్ని సిలువ వద్దకు తేవాలి. క్రీస్తురక్తం చేత పాపం నుంచి శుద్ధిపొందాలి. యేసు రక్తం, ప్రేమ రహిత్య మాలిన్యం నుంచి మనల్ను కడుగుతుంది. పరిశుద్ధాత్మ మనల్ను యేసు స్వభావంతో నింపుతాడు. 1కొరింథి13 అధ్యాయమంతా యేసు స్వభావమే ద్యోతక మవుతోంది. యేసు ప్రజలకు యేసు స్వభావవే అలవడుతుంది. ఆయన రక్తనిధి మన ప్రక్షాళనకు వినియోగమవుతుంది. ప్రతి వ్యక్తి తన సొంత హక్కులను వొదులు కోవటంలోనే కుటుంబంలో గొప్ప ఉజ్జీవానికి అంకురార్పణ జరుగుతుంది. గర్వాన్ని సిలువలో సంహరించాలి. దేవుని చిత్తానికి తల వొగ్గాలి. కుటుంబ సంబంధాలలోకి, ● దేవుని ప్రేమను ప్రవేశపెట్టాలి. క్రైస్తవ కుటుంబమా! ఉజ్జీవం పొందు! లే! తేజరిల్లు

**ఆరార్కే గాన సందేశాలు**

**ఈ మాసపు పాట**

అందరికీ దేవుని పోలికఉంది
అందరిలో తీరని కోరిక ఉంది
బాగా ఉండాలని
దేవుని చూడాలని
చావును గెలవాలని
పరలోకం చేరాలని

జాతి కులం సాంఘికం
వంశం గోత్రం సాంప్రదాయం
దేవునికివేమి కనబడవు
అందరికాయనే సృష్టికర్త
॥అందరికీ॥

వాక్య ఖడ్గం పదునైనది
శస్త్రచికిత్స ఆయుధమది
భూమిని కాలాన్ని జయించే
ఆధ్యాత్మిక సాధనమది
॥అందరికీ॥

గానం - దినేష్, చెన్నై

## నేనున్నాగా!!!

ఓసారి స్త్రీల సభలో వాక్యాన్నందించటానికి మూర్తి నాయన గారిని ఆహ్వానించారు. నాయనగారు వాక్యాన్ని బోధించటానికి ఆరంభిస్తూ అది సోదరీలకు మాత్రమే సభ అయినా అలవాటు ప్రకారం “ప్రియమైన సోదరీ, సోదురులారా” అంటూ సంభోదించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్న సోదరి ప్రక్కనే ఉండి, అయ్యగారూ, ఇక్కడ అందరూ సోదరీలే! సోదరులు లేరు, అన్నదట. మూర్తినాయన గారు నెంపాదిగా “ఫరవాలేదమ్మా, నేనున్నాగా” అన్నారట. అందరి ముఖాల్లో మందహాసం చిందులు వేసింది. ఇప్పుడు మీ ముఖాల్లోకూడా!!!!



## దేవగానాలు - 1, పాటల వివరాలు

1. **దేవా నీవెంతైనా నమ్మదగినవాడవు**
రచన - డా॥ దేవ, గానం - సురేఖామూర్తి
2. **మనసా ఎందుకే నీకింత తొందర?**
రచన - ఆచార్య ఆరార్కే , గానం - నిత్యసంతోషిణి
3. **ఆరాధింతుము దేవా**
రచన -ఆచార్య ఆరార్కే, గానం - యేసుపాదాలు, సురేఖ
4. **గొప్పవాడే యేసు గొప్పవాడే**
రచన - ఆచార్య ఆరార్కే గానం - సురేఖామూర్తి
5. **జీవనది ప్రవహిస్తున్నది**
రచన - ఆచార్య ఆరార్కే, గానం - నిత్యసంతోషిణి
6. **నా కన్నీరు నా నిట్టూర్పు**
రచన-ఆచార్య ఆరార్కే.గానం-యేసుపాదాలు, బృందం
7. **నమ్మదగినవాడు ఇమ్మానుయేలు**
రచన - ఆచార్య ఆరార్కే, గానం - సురేఖమూర్తి
8. **ప్రభుయేసే నా ప్రియకాపరి**
రచన - డా॥ దేవ, గానం - నిత్యసంతోషిణి







### ఈ ఆల్బమ్‌లోని పాటల వివరాలు

1. **నా ఆశలు తీర్చిన యేసయ్యా**
రచన - డా॥ దేవ, గానం - సోదరి హేమాజాన్
2. **యేసు వచ్చాడు, యేసు వస్తాడు**
రచన - ఆచార్య ఆరార్కే, గానం - సీవెన్సన్, బృందం
3. **ఆనందింతు నీ యందే**
రచన - డా॥ దేవసహాయం, గానం - స్టీవెన్సన్, శిల్పవీణ
4. **రావయ్యా నా ఇంటికి యేసయ్య**
రచన - డా॥ దేవసహాయం, గానం - కె. జాన్ మోజెస్
5. **యేసు రాజా నమోనమామి**
రచన - ఆచార్య ఆరార్కే, గానం - హేమాజాన్
6. **క్రిస్మసుకు ప్రభువైన రక్షక నా**
రచన - డా॥ దేవసహాయం, గానం - స్టీవెన్సన్, బృందం
7. **అందరికీ దేవుని పోలిక వుంది**
రచన - ఆచార్య ఆరార్కే, గానం - దినేష్
8. **లోకాశలు నాకు లేవు**
రచన - ఆచార్య ఆరార్కే, గానం - స్టీవెన్సన్

**ఈ ఆల్బమ్ సి. డి లు గాని కేసెట్లు గాని కావల్సిన వారు స్పందనకు రాసి తెప్పించు కోవచ్చు.**
**ఒక్కో సి. డి వెల రు. 40 లు, ఒక్కో కేసెట్ రు. 30 లు**
**(స్పందన చందాదారులకు ప్రత్యేక తగ్గింపు)**

**స్పందన,**
**దుర్గాగ్రహారం,విజయవాడ - 2**

ఆధ్యాత్మిక లోతులు

# బలమయిన పునాది

డా. దేవసహాయం దండల



యౌవ్వన ప్రాయము ఎంతో విలువైనది. విద్యార్థులకైనా, ఉద్యోగస్థులైనా, వివాహితులైనా, అవివాహితులైనా జీవితంలో ఇది ఎంతో ప్రాముఖ్యమైన సమయం. ఇప్పుడు మీరు వేసుకొనే పునాది పైనే భవిష్యత్ జీవితం ఆధార పడి వుంది. దేవుని పిల్లలముగా పిలువబడుతున్న మనము వాక్యానుసారమైన, మాదిరికరమైన జీవితాన్ని జీవిస్తే స్థిరమైన పునాది కలిగి ఎటువంటి పరిస్థితిలోనైనా చలించని జీవితాన్ని కలిగివుంటాము.

యేసు ప్రభువు కట్టు వానిని గూర్చి ఉపమానంలో "బలమైన పునాది" గురించి చెప్పారు. ఆ పునాది బండమీద వున్నది. (మత్తయి 7:24-27). అయితే పౌలు 'ఆ బండ క్రీస్తే' అని ప్రస్తావించాడు. కనుక తిరిగి జన్మించిన విశ్వాసజీవితంలో క్రీస్తనే బండపై స్థిరమైన పునాది కలిగినప్పుడే మన జీవితాలు ఆశీర్వదించబడతాయి. మన జీవితంలో ఆశీర్వదించబడుటకు 4 ప్రాముఖ్యమైన నియమాలను జ్ఞాపకం చేసుకుందాం!

### 1. దేవునికి భయపడాలి!

అనగా దేవుని యెదుట మంచి మనస్సాక్షి కలిగిన జీవితాన్ని కలిగివుండాలి. అపోస్తలుడైన పౌలు "దేవుని యెదుటను, మనుష్యుల యెదుటను తన మనస్సాక్షి నిర్దోషమైనదిగా వుండునట్లు అభ్యాసము చేసికొనుచున్నాను" అని అన్నాడు. (అపొ.కా. 24:16) మనము కూడా అలా చెప్పగలగాలి. ప్రార్థనా జీవితము, బైబిలు పఠన, ఆత్మల కొరకైన భారము మొదలైనవి మంచి మనస్సాక్షి కలిగిన వారికుండే లక్షణాలు. ఈ లక్షణాలతో దేవుని భయం కలిగి జీవిస్తే పాపము నీ దరికి రాదు. "యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట చెడుతనమును అసహ్యించుకొనుటయే. గర్వము, అహంకారము, దుర్మార్గత కుటిలమైన మాటలు నాకు అసహ్యములు" సామెతలు 8:13.



### 2. తల్లిదండ్రులకు విధేయులై యుండుట!

అనేకమంది యౌవనస్థులు ఏదైనా ఉద్యోగములో, మరేదైనా మంచి స్థానంలో వున్నప్పుడు తల్లిదండ్రులపట్ల నిర్లక్ష్యం చూపిస్తుంటారు. "నీవు వారిని త్రోసివేయక, దుఃఖపరచకూడదని" బైబిలు చెబుతోంది. 'నీకు మేలు కలుగునట్లు నీ తల్లిని, తండ్రిని సన్మానించుము'' ఇది ఆజ్ఞలలో మొదటిది. పౌలు కూడా "పిల్లలారా, ప్రభునందు మీ తల్లిదండ్రులకు విధేయులై యుండుడి, ఇది ధర్మమే" అని సెలవిచ్చాడు. వాక్యానుసారంగా మీ భవిష్యత్ కోసం తమ జీవితాన్నే త్యాగం చేసిన తల్లిదండ్రులను ప్రేమించి విధేయులవ్వాలి. వారి నిర్ణయమేదైనా మీ మంచి కొరకే అనుకోవాలి. అలాగే పెద్దలు, దైవ సేవకులను కూడా గౌరవించాలి. ఇది దేవుని చిత్తము.



### 3. కష్టపడి పని చేయాలి!

మనము పోటి ప్రపంచంలో జీవిస్తున్నాము. చదువు, ఉద్యోగము, వ్యాపారాల్లో న్యాయబద్ధమైన పోటీతత్వము మనకు ఎంతో మేలు చేస్తుంది. ఆసక్తి, పట్టుదల, కష్టపడే తత్వం వుంటే జీవితంలో ఎంతో ఉన్నతమైన స్థానం మీ సొంత మవుతుంది. మీరేరంగంలో వున్నా సోమరితనము ఎంత మాత్రము పనికిరాదు. సోమరులు వర్ధిల్లలేరు. ఏదీ సాధించలేరు. ముఖ్యంగా విద్యార్థిదశలో మంచి ఫలితాలు సాధించుటకు కొంత ఎక్కువ సమయం అదనంగా కష్టపడాలి. శ్రద్ధగా (కష్టపడి) పనిచేయువారు ఏలుబడి చేయుదురు, సోమరులు వెట్టిపనులు చేయవలసి వచ్చును. సామె 12:24. "సోమరితనము వలన దరిద్రత పరుగెత్తుకొని వచ్చును"

### 4. దయగలిగి వుండాలి!

"అతడు దేవుని దయలో, మనుష్యుల దయలో వర్ధిల్లుచుండెను" (లూకా 2:52) అనేమంచి సాక్ష్యము యేసు ప్రభువును గురించి, సమూయేలు భక్తుణ్ని గురించి చెప్పబడింది. అలాగే మన జీవితాలు కూడా ప్రకాశిస్తూ అనేకులను ప్రకాశింపజేసేవిగా వుండాలి. "మాటలోను, ప్రవర్తన లోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను విశ్వాసులకు మాదిరికరంగా వుండాలని'' పౌలు తిమోతిని హెచ్చరిస్తున్నాడు. ప్రతి ఒక్కరితో మంచి సబంధం కలిగివుండాలి. అంటే అవిశ్వాసులతో, పాపంచేసే వారితో స్నేహం చేయాలని కాదు గాని సాధ్యమైనంత వరకు అందరితో సమాధానంగా, సంతోషంగా వుండాలి. "మీ చేతనైనంతమట్టుకు సమస్త మనుష్యలందరితో సమాధానముగా వుండాలి. ఇతరులతో మాట్లాడేసమయంలో జ్ఞానం కలిగి మాట్లాడాలి. అప్పుడే మనుష్యుల దయపొందుతాము. అంతేకాదు పేదలపట్ల, అనాధనపట్ల దయచూపించాలి. చేతనైనంత సహాయం చేయాలి. కీర్తన 82:3. చివరిగా మన సంభాషణ ఎప్పుడూ రుచిగలదిగా కృపాసహితంగా వుండాలి. (కొలస్సీ 4:6).

ఈ నాలుగు ప్రాముఖ్యమైన నియమాలను గమనించి, పాటించి క్రీస్తనే బండపై స్థిరమైన పునాది గలిగి యవ్వన జీవితాన్ని కాపాడుకొంటూ జీవితంలో ఉన్నతమైన స్థానాన్ని సాధించుటకు ఆశీర్వదించుటకు ప్రభువు మీకు కృప అనుగ్రహించును గాక! ●

(28 పేజి తరువాయి)

బోధించలేరని నొక్కి వక్కాణించాడు. ఆ తర్వాత తుఫాను మరెన్నో శిఖరాలనదిరోహించి నేడు ఎయిర్‌ఫోర్సులో ఆఫీసరు ట్రయినింగులో ఉన్నాడు. 'తల్లిదండ్రులు చేయివిడిచినా దేవుడు చేరదీస్తాడన్న' వాక్యం జేన్‌కు దేవుని ప్రేమ ప్రతిరూపం గనుక ఆమె అండదండలతో అంచెలంచెలుగా ఎదిగిన తుఫాన్ తన ఉపాధ్యాయిని చేయి ముద్దాడి ఆనంద బాష్పాలతో కృతజ్ఞత తెల్పేవాడు.

జేన్ చేపట్టిన ఉన్నత బాధ్యతల భారం, ఆమె ఆమోఘమయిన ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దిన తీరు ఆ ప్రాంతంలో పత్రికల్లో ప్రచురించారు. మా అమ్మమ్మ నిజంగా ఆదర్శ ఉపాధ్యాయినే కాదు. అందరికీ ఉత్తమ ఉపాధ్యాయినే.

దేవుడేప్పుడూ ఒకే విధంగా పనిచేయడు. ఆయన చేతులలో వాడబడేందుకు యిష్టపడి లభ్యమయ్యే ప్రజలకోసం ఆయన కనిపెడుతున్నాడు. దేవుడు స్త్రీని గౌరవించి ఎన్నో తలాంతులనిచ్చాడు.

ప్రతి మానవుడ్ని అసాధారణంగా దేవుడు సృష్టిస్తాడు. వారి ప్రజల్ని శక్తివంచన లేకుండా వినియోగించి కోవడం బార్య భర్తల బాధ్యత.

దేవునితో యాధార్ధంగ నడవడంవల్లే జేన్ సృజనాత్మక శక్తిని పొందింది. నేరుగా పరలోకం నుండి దైవ సంబంధమైన తలంపులను పొంది. దేవుని సేవించాలని ఆశించింది జేన్. తన శక్తిపరిధిలో ఆ తలంపులను ప్రయోగాత్మకంగా కార్యాచరణలో పెట్టింది. ఆమె సృజనాత్మక శక్తిని పరిశుద్ధాత్మ ద్వారా బలపర్చా ఆమె ఆస్తియితరుల మేలుకై వినియోగించిన ఆదర్శ ఉపాద్యాయిని ధన్యురాలు.





యువస్పందన

# యౌవనుడా!

శ్రీమతి లిల్లీ భాస్కర్

**"యౌవనుడా నీ యౌవనకాలమందు సంతోషపడుము. నీ యౌవనకాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము. నీ కోరిక చొప్పునను, నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము. అయితే వీటన్నిటిని బట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపకముంచుకొనుమని" (ప్రసంగి 11:9) రాజైన సొలొమోను జ్ఞాపకము చేస్తున్నాడు.**

"ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయుడగుయెహోవా. నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ శక్తితోను నీ దేవుడైన యెహోవాను ప్రేమింప వలెను. నేడు నేను నీ కాజ్ఞాపించు ఈ మాటలు నీ హృదయములో ఉండవలెను. నీవు నీ కుమారులకు వాటిని అభ్యసింపచేసి నీ యింట కూర్చుండునప్పుడును, త్రోవయందు నడుచునప్పుడును పండుకొనునప్పుడును, లేచునప్పుడును, వాటిని గూర్చియే మాట్లాడవ లెను. ఊచనగా వాటిని నీ చేతికి కట్టుకొన వలెను. అవి నీ కన్నుల నడుమ బాసికమువలె ఉండవలెను. నీ యింట ద్వారబంధముల మీద నీ గవునుల మీద వాటిని వ్రాయవలెను. ( ద్వి.కా. 6:4-9) ఇశ్రాయేలు జనాంగము దేవుని మాత్రమే నేలిస్తూ ఆయన వాక్కును నేర్చుకొని ధ్యానిస్తూ, విధేయత చూపుతూ ఉపదేశిస్తూ మాటి మాటికి వాటిని గుర్తు చేసికోవడము అత్యంత ప్రాముఖ్యమైన విషయముగా నాయకుడైన మోషే క్రీ.పూర్వమే 1446- 1406 మధ్యకాలము లో తెలియచేసెను.






జ్ఞానమును, ఉపదేశమును అభ్యసించుటకును వివేకపల్లాపములు గ్రహించుటకును నీతి, న్యాయ, యథార్ధతలను అనుసరించుట యందు బుద్ధికుశలతయిచ్చు ఉపదేశము నొందుటకును జ్ఞానము లేనివారికి బుద్ధి కలిగించుటకును తగిన సామెతల (1:1-4) ద్వారా క్రీ.పూ 970-930 మధ్యకాలము లో ఇశ్రాయేలు రాజైన సొలొమోను యౌవ్వనులను హెచ్చరించెను. ఇక్కడ ఒక్కవిషయమేమంటే "కుమారుడా" అను మాటకు "కుమార్తె"అని కూడా చదువ వచ్చు.

1. నాకుమారుడా నీ తండ్రి ఉపదేశములను ఆలకింపుము. నీ తల్లిచెప్పు బోధను త్రోసి వేయకుము. (సామెతలు 1:8)
2. నా కుమారుడా పాపులు నిన్ను ప్రేరేపింపగా ఒప్పకుము (సామెతలు 1:10)
3. నా కుమారుడా నీవు (పాపుల) మార్గమున..నడువకుండా నీ పాదము వెనుకకు తీసికొనుము. (సామె 1:15).
4. నా కుమారుడా నీవు నా మాటలంగీకరించి నా ఆజ్ఞలు నీయొద్ద దాచుకొనుము (సామె2:1).
5. నా కుమారుడా నా ఉపదేశమును మరువకుము. నా ఆజ్ఞలను హృదయ పూర్వకముగా గైకొనుము. (సామె 3:1).
6. నా కుమారుడా యెహోవా శిక్షను తృణీకరింపవద్దు. ఆయన గద్దింపునకు విసుకవద్దు. (సామె 3:1).
7. నా కుమారుడా లెస్సయైన జ్ఞానమును వివేచనను భద్రము చేసికొనుము (సామె 3:21)
8. నాకుమారుడా నీవు ఆలకించి నా మాటలను అంగీకరించిన ఎడల నీవు దీర్ఘాయుష్మంతుడగుదువు. (సామె 4:10).
9. నా కుమారుడా నా మాటలను ఆలకింపుము. నా వాక్యములను చెవియొగ్గుము (సామె 4:20)
10. నా కుమారుడా నా జ్ఞానోపదేశము ఆలకింపుము. వివేకముగల నా బోధకు చెవి యొగ్గుము (సామె 5:1).
11. నా కుమారుడా జారస్త్రీయందు నీవేల బద్ధుడవైయుందువు. పరస్త్రీ రొమ్మునీవేలకౌగిలించుకొందువు. (సామె5:20).
12. నా కుమారుడా నీ చెలికాని కొరకు పూటపడిన యెడల, పరుని చేతిలో చేయి వేసినయెడల నాకుమారుడా నీచెలికాని చేత చిక్కుబడియున్నావు. నీవు త్వరపడి వెళ్ళి విడిచి ఎట్టుమని నీచెలికానిని బలవంతము చేయుము. (సామె 6:1,3)
13. నా కుమారుడా నీ తండ్రి ఆజ్ఞను గైకొనుము. నీ తల్లి ఉపదేశమును త్రోసి వేయకుము. (సామె 6:20).

14. నా కుమారుడా నా మాటలను మనస్సున ఉంచుకొనుము. నా ఆజ్ఞలను నీయొద్ద దాచి పెట్టుము. (సామె. 7:1)
15. నా కుమారుడా తెలివిపుట్టించు మాటలను నీవు మీరగోరితివా? ఉపదేశము వినుట ఇక మానుకొనుము. (సామె. 19:27)
16. నా కుమారుడా నీ హృదయమునకు జ్ఞానము లభించిన యెడల నా హృదయ ము కూడా సంతోషించును (సామె. 23:15).
17. నా కుమారుడా నీవు విని జ్ఞానము తెచ్చుకొనుము. నీ హృదయమును యదార్థమైన త్రోవలయందు చక్కగా నడిపించుకొనుము.(సామె 23:19).
18. నా కుమారుడా నీ హృదయమును నా కిమ్ము. నా మార్గములు నీ కన్నులకు యింపుగా ఉండనిమ్ము.(సామె23:26)
19. నా కుమారుడా తేనెపట్టు తినుము. అది నీ నాలుకకు తీపియే కదా. నీ ఆత్మకు జ్ఞానము అట్టిదని తెలిసికొనుము.అది నీకు దొరికిన ఎడల ముందుకు నీకు మంచి గతికలుగును. నీ ఆశ భంగము కానేరదు (సామె 24:13,14).
20. నా కుమారుడా యెహోవాను ఘన పరచుము. రాజును ఘనపరచుము. అలాగు చేయని వాని జోలికి పోకుము. (సామె 24:21).
21. నా కుమారుడా జ్ఞానమును సంపాదించి నా హృదయమును సంతోషపరచుము.
22. నా కుమారుడా నేనేమందును. నేను కన్న కుమారుడా నేనేమందును. నా మ్రొక్కులు మ్రొక్కి కనిన నా కుమారుడా నేనేమందును. (సామె 31:2).

నూతన నిబంధనలో – నా కుమారుడవైన తిమోతీ నీవు విశ్వాసమును, మంచి మనస్సాక్షియు కలిగిన వాడవై నిన్ను గూర్చి ముందుగా చెప్పబడిన ప్రవచనముల చొప్పున ఈ మంచి పోరాటము పోరాడవలెనని వాటిని బట్టి ఈ ఆజ్ఞను నీకు అప్పగించుచున్నాను. (1తిమోతి 1:18). నీ యౌవనమును బట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని 1. మాటలోను 2. ప్రవర్తనలోను 3. ప్రేమలోను 4. విశ్వాసములోను 5. పవిత్రత లోను విశ్వాసులకు మాదిరిగా ఉండుము. నేను వచ్చువరకు చదువుట యందును. హెచ్చరించుటయందును, బోధించుట యందును జాగ్రత్తగా ఉండుము. (1తిమోతి 4:12,13) తల్లి తండ్రులకు ప్రత్యుపకారము చేయుటకును నేర్చుకొనవలెను. ఇది దేవుని దృష్టికి అనుకూలమైనది. (1తిమోతి 5:4) నీవు యౌవనేచ్ఛలనుండి పారిపొమ్ము, పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్థన చేయువారితో కూడ నీతిని, విశ్వాసమును, ప్రేమను, సమాధానమును వెంటాడుము.

**ఆగస్టు గ.ను.క జవాబులు**

**అడ్డం :** 1.అడవిలో 4.కొలత 6.మురియుచు 7.ధననిధి 8. కలుగ 9. కుప్పల11.ప్రియుని 13.శ్నప్ర (ప్రశ్న) 15.యేగ్నిఅ (అగ్నియే)16.లోకము 18.అన్న 19. పాముల 21.బిలాము 22.రాలెను 23. నీళ్లను

**నిలువు :** 1.అగాధము 2.లోముధి 3.కాయుటకు 5.తలగ 8.కల 10.ప్పగ్రిఅ (అగ్రిప్ప) 12.యుద్ధము14.ప్రసన్నతను 15.యేకముగా 17.కన్నులారా 20. మారాను



## బోధించేవారికోసం క్లుప్త ప్రసంగాలు



### సమృద్ధి ABUNDANCE

**ఆత్మసంబంధమైన , *Spiritual***

సమృద్ధి సంతోషము – కీర్తన 36.8
Abundant Joys Ps 36:8
సమృద్ధి జీవము – యోహాను 10.10
Abundant Life Joh 10:10
సమృద్ధి కృప – 2 కొరి 9.8
Abundant Grace 2Co 9:8
సమృద్ధి శక్తి – ఎఫె 3.20
Abundant Power Eph 3:20
సమృద్ధిగా అవసరతలు తీర్చబడుట – ఫిలిప్పి 4.19
Abundant Supplies Php 4:19
సమృద్ధి ప్రవేశము – 2 పేతురు 1.11
Abundant Entrance 2Pe 1:11

---

**సమృద్ధి రక్షణ**

***Abundant Salvation***

నక్షత్రాల్లా ప్రకాశిస్తారు. దాని 12. 3
Become Radiant as Stars.Da 12:3
పరలోకంలో ఆశీర్వాదపు ఆహ్వానం. మత్త 25.34
Receive a Royal Welcome in Heaven. Mt 25:34
నిత్య మహిమ 2 కొరింథి 4.17
Afflictions add to the Final Glory. 2Co 4:17
నిత్యరాజ్యములో సమృద్ధి ప్రవేశము. 2 పేతు 1.11
Accorded a Triumphant Entrance into Heaven. 2Pe 1:11
సింహాసనము – ప్రకటన 7.14, 15
Given a Place Near the Throne Re 7:14 , 15

---

**విధేయులక్కు వాగ్దానం చేయబడిన మరికొన్ని వాక్యముల రెఫరెన్సులు**

***PLENTY PROMISED to the obedient***

లేవి 26.5 Le 26:5
ద్వితి 30.9 De 30:9
కీర్తన 132.15 Ps 132:15
సామె 3.10 Pr 3:10
యెష 30. 23 Isa 30:23
యెహెజ్కేలు 36. 30Eze 36:30
ఆమోసు 9.13 Am 9:13
జకర్యా 8.1వ2 Zec 8:12

# పోషించే దేవుడు

**కాకిపిల్లలు దేవునికి మొరపెట్టునప్పుడు కాకికి ఆహారము సిద్ధపరచువాడెవడు? యోబు 8:41.**

**“పశువులకు కావు కావుమనే కాకిపిల్లలకు ఆయన (దేవుడు) ఆహారం అనుగ్రహిస్తాడు” కీర్తన 14:79.**

అవును, క్రీస్తు సమస్తానికి అధికారి. ఆయన ఆజ్ఞను శిరసావహించి పేతురు వలలో చేపలు వచ్చిపడినవి. పావురము క్రీస్తు మీదికి దిగి వచ్చింది. యేసు ప్రభువు అడవి మృగాలతో అరణ్యంలో వున్నాడు. గాలి తుఫానులను గద్దించగానే నిమ్మళించెను.

దేవుడు మహోన్నతుడు. అయినా కాకి పిల్లలు ప్రార్ధన చేస్తే వింటాడు. అలాగయితే మనము చేసే ప్రార్ధనలు దేవుడు వినడా? జవాబివ్వడా? అల్ప విశ్వాసులారా! ధైర్యం తెచ్చుకోండి. విసుకక ప్రార్థించండి. తిండిలేక అలమటిస్తున్న కాకిని దాని సంతానాన్ని దృష్టించిన దేవుడు తన కుమారులు, కుమార్తెల విషయం పట్టించుకోడా? నేను విశ్వాసుల



నుద్దేశించి ఈ మాటలు రాస్తున్నాను.

చూడటానికి కాకి అందమైనది కాదు. దాని అరుపు కటోరంగా వుంటుంది. అయినను అది దేవుని ప్రేమకు నోచుకున్నది. కాకి అపవిత్రమైనది. తినదగని వాటిలో కాకి చేర్చబడింది. (లేవీయ కాండం 11:14). ప్రవక్తయైన ఏలియా కాలంలో గొప్ప కరువు వచ్చి చాలాకాలం వున్నప్పుడు ప్రవక్తను పోషించడానికి దేవుడు కాకులను నియమించి, వాడుకున్నాడు. 1రాజులు17:4-6 చదవండి. ఈ కాకులు రొట్టెముక్కలు దొంగిలించినవా? అవి ఎంగిలి చేసి



తన ముందు పడవేసిన రొట్టెలు , మాంసమును ఏలియా కొంతకాలం తిన్నాడు.

యూదులకు ఈ వాక్యభాగం ఈ రోజుకు కూడా అసహ్యమనిపిస్తుంది. అపవిత్రమైన పక్షులు తెచ్చిన ఆహారం మా ప్రవక్త తిన్నాడే! ఇదెలా సాధ్యమని ప్రశ్నిస్తారు. ఇందులో ఒక సత్యం యిమిడి వుంది. దేవుడు పవిత్రమని ఎంచిన దానిని నిషిద్ధమనటానికి మన మెవరము? అపో.కా 10:15లో రాయబడి వున్న చట్టానికి ముంగుర్తుగా యిది జరిగినది.

యూదులు ఆ రోజుల్లో దేవుని విడిచి దూడ పూజలోను, బయలుదేవత పూజలోను దిగిపోయారు. అపవిత్రులైన వారి మధ్య సేవచేసే ప్రవక్తే అపవిత్రమైన పక్షులతో పోషించబడిన సంగతి తప్పని ఎవరనగలరు? అపవిత్రమైన అన్యులే మున్ముందు పవిత్రపరచబడి దేవుని సేవ చేస్తారని దీనిని దూరదృష్టితో చూచి గ్రహించగలం! నోవహు రోజుల్లో కాకివలన ప్రయోజనమేమి కలుగలేదు. నీళ్ళింకి పోయాయో లేదో తెలుసుకోవాలని నోవహు కాకిని విడిచిపెడితే అది తిరిగి రాలేదు. ఆదికాండం 8:7, సామె30:17 లో చెప్పినట్లు ఆ కాకి పీనుగలను పొడిచి పొడిచి తిని తృప్తి పడింది. పావురమైతే అలాకాదు. విడిచిపెట్టిన తరువాత తగిన కాలానికి నోట ఒలీవ రెమ్మ కరుచుకొని తిరిగి వచ్చింది. ఇందులో గొప్ప సందేశం వుంది. తీర్పు ముగిసింది. కొత్తకాల ముదయించింది.



పావురము పవిత్రాత్మకు సంకేతము. పావురమువలె పవిత్రాత్మ క్రీస్తు మీదికి దిగి వచ్చినట్లు మత్తయి 3:16 చెప్పుచున్నది.

కాకి అపవిత్రమైన పాత స్వభావానికి గుర్తు. దాని వలన ప్రయోజనం లేదు. యెహాహాను 6:6 అయితే క్రీస్తును అంగీకరించి, ఆత్మను పొందండి, ఆయనే జీవింపచేస్తాడు. క్రీస్తు తన ప్రభోధాలలో కాకులను ఉదాహరణగా తీసుకొని యిలా చెప్పాడు. అవి విత్తవు, కోయవు, వాటికి గరిసెలేదు, కొట్టులేదు. అయినా దేవుడు వాటిని పోషిస్తున్నాడు. మీరు పక్షులకంటే శ్రేష్టమైన వారు కదా? (లూకా 12:24). అవును పక్షుల కంటే యేసుక్రీస్తును నమ్మినవారే శ్రేష్టులు. భయపడకండి.

కాకి నీచమైనదైనా అది దేవుని కనుదృష్టి లో వుంది. ఆహారం కోసం దేవునికే మొర పెట్టింది గనుక, ప్రియులారా, ఇండ్లు ఉద్యోగాలు, ఆస్తిపాస్తులు బ్యాంకులలో నిలువవున్న డబ్బు మొదలైన వాటిమీద మనసు నిలపకండి. రక్షకునివైపు దినదినము చూచి ఓపికతో పరుగెత్తండి.

బాల స్పందన

# పిసినారి పిచ్చయ్య

**ఒక ఊరిలో** పిచ్చయ్య, పుల్లమ్మ అనే పిసినారి దంపతులు ఉండేవారు. ఎవరికీ ఏమి పెట్టేవారు కాదు. తింటే ఖర్చు అవుతుందని కడుపు నిండా తినేవారు కాదు.



ఒకానొక రోజు పిచ్చయ్య పొరుగూరు వెళ్ళాల్సిన పని వచ్చింది. బస్సులో వెళ్ళితే ఖర్చు అవుతుందని నడిచి వెళ్ళాలను కున్నాడు. "పగలు వెళ్ళితే అందరూ చూస్తారని, బస్సులో వెళ్లొచ్చు గదా?" అంటారని చీకటి పడగానే బయలుదేరాడు. ఇంటిలో తన భార్యకు అన్ని జాగ్రత్తలూ చెప్పి మరీ వచ్చాడు.

కొంతదూరం వెళ్ళాక "అరే! అన్ని జాగ్రత్తలు చెప్పాను కాని దీపాన్ని ఎక్కువ సేపు ఉంచకుండా భోజనం తినగానే ఆర్పేయమని చెప్పలేదు గదా? అయ్యో! కిరసనాయిలు వృధాగా ఖర్చు అవుతోంది." అని ఆలోచన వచ్చింది మన పిచ్చయ్యకు ఆలోచన వచ్చిందే తడువుగా వెనుకకు మళ్ళాడు. తలుపు తట్టాడు. "ఎవరు? అని కేకేసింది పుల్లమ్మ. "ఏమోయ్! నీ కొక ముఖ్య విషయం చెప్పాలి. తలుపు తీయి" అన్నాడు. "అక్కడ నుంచి చెప్పు, తలుపు తీయడం వల్ల తలుపులు అరిగి పోతాయి." అంది పుల్లమ్మ. పిచ్చయ్య తన భార్య పొదుపుకు చాలా సంతోషించాడు.

"బాగానే వుంది కానీ దీపాన్ని ఎక్కువ సేపు ఉంచకుండా భోజనం తినగానే అర్పెయ్యి. లేకపోతే ఖర్చు అవుతుంది." అన్నాడు. "చాల్లే సంబడం. అసలు నేను దీపాన్నే ముట్టించలేదు. పొద్దుండగానే, భోజనం తినీ తినగానే పడుకున్నాను" అంది పుల్లమ్మ.

"అయినా నువ్వు చేసిన పనేమిటి?" అంది పుల్లమ్మ పిచ్చయ్యతో. "ఏం చేశాను?" అన్నాడు పిచ్చయ్య. "వెనక్కి రావడం వల్ల చెప్పులు అరిగిపోవా?" నీకు ఆదా చెయ్యడమే రాదు" అని ఎగతాళి చేసింది పుల్లమ్మ. "భలే దానివే నేను అంత తెలివి తక్కువ వాడిని అనుకున్నావా? నేను చెప్పులు కాళ్లకు వేసుకోకుండా చంకన పెట్టుకు వచ్చాను కదా?" అన్నాడు పిచ్చయ్య.

"సరే వెళ్ళిరా" అంది పుల్లమ్మ. "ఎలా వెళ్లను, కాల్లో ముల్లు విరిగింది" అంటూ కూల బడ్డాడు. కాల్లో ముల్లు చీముపట్టి గాయమైంది. పిచ్చయ్యకు పనిలేకుండా కూర్చోవడమే కాకుండా ఆసుపత్రిక పోతే అక్కడ వెయ్యి రూపాయలైంది. పుల్లమ్మ, పిచ్చయ్యలకు తగిన శాస్తి జరిగింది.

బాలలూ! ఈ కథలో. పిసినారితనం వలన వారు తినకపోగా, ఎవ్వరికీ పెట్టక ఏం జరిగిందో చూశారా? అందుచేత దేవుని బిడ్డలు పిసినారిగా ఉండక దేవుని ఆజ్ఞ ప్రకారం ఇతరులను ప్రేమించాలి, అవసరతలో ఉన్న వారికి ఆతిథ్యమివ్వాలి. దేవుని పనికి ధారాళంగా ఇవ్వాలి. అలాగని ఉన్నదంతా ఖర్చుచేయటం కూడా కాదు. జ్ఞానంలో ఉండాలి. సరేనా!



# సర్వోత్తమమైన ప్రేమ

**ఉత్తమమైన** లక్షణాల్లో సర్వోత్తమైన ప్రేమలక్షణం దాతృత్వం. ఇది దైవలక్షణం, నూటికి నూరుపాళ్ళు నెరవేరింది కూడా దేవునిలోనే. ఆదిలో చూచినపుడు, 5రోజులు సమస్తాన్ని మానవునికి **ఇవ్వడం** కొరకు ముందుగా సృష్టినిచేసి తరువాత మానవుని సృజించాడు. అనుభవించండి. ఫలించండి అన్నాడు. కాలం సంపూర్ణమయినపుడు తన ప్రియకుమారుని మనకు దానంగా, వరంగా, ఇచ్చాడు. సిలువ యొద్దకు వచ్చే ప్రతి ఒక్కరికి ఆయన పిల్లలమయ్యే అవకాశాన్ని, అధికారాన్ని **ఇచ్చాడు**. అంతేకాదు **నిత్యజీవాన్ని** ఇచ్చాడు.

ఆయన ఇచ్చినవన్ని పొందిన మనం, ఆయన స్ఫూర్తితోనే ఇవ్వడం అనేది మనలో కలుగుతుంది. మనలో పెనవేసుకు పోతుంది. 2సమూ24:24లో దేవుని హృదయాను సారుడైన దావీదు "నాకు ఖర్చు అవకుండా, మరొక విధంగా చూస్తే, నేను ఖర్చు అవకుండా దేవునికి బలి, కానుక ఇవ్వలేను అని అంటున్నాడు. ఇది దేవుని కల్గినవారి యొక్క జీవితంలోని అత్యున్నతమైన ప్రమాణం. మనం దేవునికిస్తున్నాం అంటే ఖచ్చితంగా మనం 'వెల' చెల్లించి ఇవ్వవలసి నదే, లేకపోతే అది దానధర్మం అవుతుంది. అందుకే క్రైస్తవ దాతృత్వంలో మనల్ని మనం అర్పించుకోవడం చాలాముఖ్యం. ఒక భక్తుడు ఇలా అంటాడు "నేను దేవునికి కానుకలు అర్పించి, దయ్యం కోసం జీవించలేను" అని దేవునికి కావలసినవి వట్టి మన కానుకలు కాదు మనం, మన హృదయం ముఖ్యం.

ఇవ్వడంలో దేవునికి ఎంత ఇవ్వాలి? పాతనిబంధనలో దశమభాగం అని వుంది. అనే ప్రశ్నలు ఎదురవుతుంటాయి? క్రొత్త నిబంధనలో చూస్తే ధర్మశాస్త్రం లెక్కలు వేస్తుంది, గాని ప్రేమ త్యాగాన్ని బోధిస్తుంది. బీదవిధవరాలు తన జీవనమంతావేసింది. మరియ విలువైన అత్తరుబుడ్డి పగులగొట్టి అభిషేకించింది. నిజంగా దేవున్ని ప్రేమించినప్పుడు మనం ఎంతైనా ఇవ్వగలం. మన సమయాన్ని తలాంతుల్ని, మన సంపాదన, మన కన్నీరు. ఇవి ప్రతి ఒక్కరు ఇవ్వగలరు,నిజంగా దేవుని ప్రేమించే మనం 24 గంటల్లో ఆయనకు Thanks చెప్పడానికి రోజులో ఎంత Time Spend చేస్తున్నాం? మనతోటి పేదవారికి మనకున్నది కొంచెమైనా ఇవ్వాలని అన్పిస్తుందా? ఉచితంగా, చౌకగా, తీసుకోవాలన్న మనస్సుకు బై చెప్పేద్దామా? ధారాళంగా, విసుక్కోకుండా, వర్ధిల్లినకొలది, శక్తికి మించి, ఉత్సాహంగా, సిద్ధమనస్సుతో, స్వేచ్ఛగా, దేవునికి ఇద్దామా? మనచుట్టూ రోజూ ఎంతో మంది నశించిపోతున్నారు? వారి కోసం మన కన్నీటిని ఖర్చుపెడదాం. దేవునికి స్తోత్రం. ఆమెన్!.

# బైబిలు సిద్ధాంత సత్యాలు



నాలుగవ బాగము

## నిత్యుడగు పరిశుద్ధాత్ముడు

### 25 వ పాఠము

## దేవుని పరిశుద్ధాత్మ

*"అంత్య దినముల యందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను"*
*అపో. 2:17.*

త్రిత్వములో మూడవ వ్యక్తియగు పరిశుద్ధాత్మను గూర్చి దేవుని వాక్యము చాలా బోధించుచున్నది. పరిశుద్ధాత్ముని గూర్చిన వాక్యములు పాత నిబంధన గ్రంధములో 90 యును, క్రొత్తనిబంధన గ్రంధంలో 246 ను వున్నవి. బైబిలులోని ప్రధాన సిద్ధాంతములలో పరిశుద్ధాత్మ గూర్చిన ప్రధానమైనది.

ఈ యుగము పరిశుద్ధాత్ముడు దైవ సంకల్పమును నెరవేర్చు యుగమైయున్నది. కావున లేఖనములు ఆయనను గూర్చి యేమి బోధించుచున్నవో తెలిసికొనుట అత్యంత ప్రాముఖ్య విషయమైయున్నది. పెంతెకోస్తుదినం నుండి సంఘం యెత్తబడువరకు తండ్రి ఆజ్ఞలను నెరవేర్చుట లోను, క్రీస్తును మహిమ పర్చుటలోను పరిశుద్ధాత్ముడు అతి ప్రాముఖ్యత వహించియున్నాడు. దేవుని సంకల్పమేమనగా తన పిల్లలు పరిశుద్ధాత్మను తెలిసికొని, పరిశుద్ధాత్మ శక్తిని పొందవలెను.

### 1. పరిశుద్ధాత్ముడు ఒక వ్యక్తి

1. ఆదరణకర్త : ఈ పేరు ఆయన మూర్తిమత్వమును తెలుపుచున్నది. యోహా 14:16.

2. పరిశుద్ధాత్మను తెలియజేయుటకు వుపయోగింపబడిన పదములు పురుషసంబోధక సర్వ నామములు. యోహా 15:26; 16:7,8.

3. సజీవ వ్యక్తులకనువర్తించు గుణలక్షణములే పరిశుద్ధాత్మునికి వున్నవి. పరిశుద్ధాత్మునికి



దేవుని సంగతులు తెలియును. 1 కొరిం. 2:10-11. ఆయన చిత్తము కలిగియున్నాడు. 1 కొరిం. 12:11. ఆయన మనస్సు కలిగియున్నాడు. రోమా 8:27. ఆయన ప్రేమించుటకు శక్తిగలవాడైయున్నాడు. రోమా 15:30; 2తిమోతి 1:7. ఆయన జ్ఞానస్వరూపుడు. నెహె 9:20. ఆయన దుఃఖపడగలడు ఎఫెస్సీ 4:30.

4. సజీవులు చేయుకార్యములే పరిశుద్ధాత్ముడు చేయును. పరిశుద్ధాత్ముడు దేవుని యొక్క మర్మములను పరిశోధించును. 1 కొరిం. 2:10. పరిశుద్ధాత్మ మాట్లాడును. ప్రక 2:7. పరిశుద్ధాత్మ విజ్ఞాపన చేయును. రోమా 8:26సమస్తసత్యమును బోధించెను. యోహాను 14:26.

### 2. పరిశుద్ధాత్మ దైవ స్వరూపియై యున్నాడు

తండ్రియైన దేవుడును, కుమారుడును (క్రీస్తు) యేలాగు దైవస్వరూపులై యున్నారో అలాగే పరిశుద్ధాత్మ గూడ నిజముగాను సంపూర్ణముగాను దైవ స్వరూపియైయున్నాడు.

1. పరిశుద్ధాత్మ దేవుని పేరులతో పిలువబడుచున్నాడు. ఆయన 'దేవుడని' పిలువబడుచున్నాడు. అపో. 5:3,4. ఆయన 'ప్రభువు యొక్క ఆత్మ' అని పిలువబడు చున్నాడు. 2 కొరిం. 3:10. పాత నిబంధన గ్రంధములో యెహోవా మాటలాడిన సందర్భవాక్యములు క్రొత్తనిబంధన గ్రంధములో పరిశుద్ధాత్ముడు మాటలాడినట్లు చూపించబడినవి. యెషయ 6:8-10.తో అపో. 28:25,26 ను సరిపోల్చుము.

2. పరిశుద్ధాత్మకు దేవుని లక్షణములు అన్వయించబడినవి. ఆయన నిత్యుడగు ఆత్మ. హెబ్రీ 9:14..ఆయన సర్వాంతర్యామి. కీర్త 139:7-10. ఆయన సర్వశక్తిమంతుడు. మీకా 3:8. ఆయన సర్వజ్ఞుడు. 1 కొరిం. 2:10-11, యోహాను 14:26.

3. పరిశుద్ధాత్ముడు దైవిక కార్యములను జరిగించును. ప్రపంచ సృష్టి కార్యములో ఆయన శ్రద్ధవహించి యుండెను. ఆది 1:2; యోబు 33:4. పరిశుద్ధాత్మ జీవమునను గ్రహించును యోహా 6:33. రోమా 8:11. రక్షణానుభవము వలని పునర్జన్మము పరిశుద్ధాత్ముని మూలముగా కలుగుచున్నది. యోహా 3:5,6.

4. తండ్రి, కుమార పరిశుద్ధాత్మయను దైవత్వము యొక్క యీ పూర్ణనామము పరిశుద్ధాత్ముని యొక్క సంపూర్ణ నిత్య దైవత్వమును రూఢిపర్చుచున్నది. మత్త 28:19; 2కొరిం. 13:14.

### 3. తండ్రి కుమారులతో పరిశుద్ధాత్మునికి గల సంబంధము

1. తండ్రి కుమారుల నుండి పరిశుద్ధాత్మ ఒక ప్రత్యేక వ్యక్తియైయున్నాడు. క్రీస్తు బాప్తిస్మము పొందిన సందర్భములో యిది చూడనగును. యిచ్చట, కుమారుడు బాప్తిస్మము పొందుచున్నాడు. తండ్రి సాక్ష్యమిచ్చుచున్నాడు. పరిశుద్ధాత్మ దిగివస్తున్నాడు. మత్త 3:16,17. లూకా 3:21,22, యోహా 14:16లో ఆదరణ కర్తను పంపుటకై కుమారుడు తండ్రిని ప్రార్ధించుచున్నాడు.

2. పరిశుద్ధాత్మ ' దేవుని ఆత్మయని' పిలువబడుచున్నాడు. ఆది 1:2, మరియు 'క్రీస్తుయొక్క ఆత్మ' అని పిలువబడుచున్నాడు రోమా 8:9. అపో. 16:7. త్రిత్వములోని ఐక్యతను పొందికను యిందునుబట్టి తెలియుచున్నది.

3. తండ్రి కుమారుల వలన పరిశుద్ధాత్మ పంపబడియున్నాడు. యోహా 14:26; 15:26 పరిశుద్ధాత్మ కుమారుని గూర్చి సాక్ష్యమిచ్చుచు ఆయనను మహిమపర్చుచున్నాడు. యోహా 16:14. పరిశుద్ధాత్ముడు ఐచ్ఛికముగా తండ్రి కుమారులకు లోబడియున్నాడని యీ సత్యముల ద్వారా తెలియుచున్నది.

### 4. లేఖనములో పరిశుద్ధాత్మకు గల నామములు

**1. ఆత్మ:** ఈ నామం సర్వ సాధారణముగా ఉపయోగించబడియున్నది. 1 కొరిం. 2:10; యోహా 3:6-8. గాలి లేక శ్వాస అని దీని మూలభావం.

**2. పరిశుద్ధాత్మ:** లూకా *11:13.* ఇది తరచుగా వాడబడిన నామం మరియు యిది త్రిత్వములోని మూడవ వ్యక్తియొక్క సంపూర్ణ నామమైయున్నది.

**3. దేవుని ఆత్మ:** ఆది 1:2; 1కొరిం. 3:16. యెహోవా ఆత్మ లేక యెహోవా అనియు యెష. 11:2. జీవముగల దేవుని ఆత్మ అనియు 2 కొరిం. 3:3. ఈ నామములో పరిశుద్ధాత్మ యొక్క ఉనికి శక్తి, గుణలక్షణములు వ్యుద్ఘాటించబడినవి.

**4. క్రీస్తు యొక్క ఆత్మ:** రోమా 8:9. యేసు క్రీస్తు యొక్క ఆత్మ. ఫిలి 1:20. కుమారుని ఆత్మ. గలతీ 4:6. యేసు ఆత్మ. అపో. 16:7. యేసు క్రీస్తుకును, పరిశుద్ధాత్మకు గల సన్నిహిత సంబంధమును ఈ నామము తెలియ జేయుచున్నది.

**5. ఆదరణకర్త:** (ఉత్తరవాది) యోహాను 14:26, 15:26. మన పక్షమున నిలుచుటకును, మనకు సహాయము చేయుటకును, మన కార్యముల బాధ్యత వహించుటకును మన పక్షమునకు పిలువబడిన వాడని ఈ నామం తెలియ పర్చుచున్నది. ఈ నామం క్రీస్తునందున్న వారి పక్షమున పరిశుద్ధాత్ముడు చేయవలసిన పరిచర్యను తెలియజేయుచున్నది.

### 5. లేఖనములలో పరిశుద్ధాత్మ గల వర్ణ నాత్మకమైన నామములు లేక బిరుదులు

**1. దహించు ఆత్మ :** తీర్పు తీర్చు ఆత్మ. యెష 4:4. ఈ రెండు నామములు పరిశుద్ధాత్మయొక్క కార్యములను అనగా శుద్ధీకరణ, ప్రకాశింపజేయుట, కల్మషమును కడిగివేయుట, తీర్పు తీర్చుటను తెలియజేయుచున్నవి.

**2. వాగ్ధత్త ఆత్మ :** ఎఫె 1 :13. పరిశుద్ధాత్మ యొక్క రాకడ తండ్రి కుమారుల యొక్క మహత్తర వాగ్దానము.

**3. సత్యస్వరూపియైన ఆత్మ :** యోహాను 14:16; 15:26; 16:19; 1 యోహాను 5:6. తండ్రి కుమారులవలెనే పరిశుద్ధాత్మ కూడ సత్యస్వరూపియై యున్నాడు సత్యమును బోధించుట ఆయన కార్యమైయున్నది

**4. కృపకు మూలమగు ఆత్మ :** హెబ్రీ 10:29 మన రక్షణలోను, మన విశ్వాస యుక్తమగు జీవితములోను దేవునికృపను అనుగ్రహింపజేయుట పరిశుద్ధాత్ముని కార్యమైయున్నది.

**5. జీవముగల ఆత్మ :** రోమా 8:2. పరిశుద్ధాత్ముడు విశ్వాసికి జీవం కలుగజేసి, స్వేచ్ఛాధికారములు గల జీవితములోనికి నడిపించును.

**6. జ్ఞాన వివేకములు గల ఆత్మ :** యెష 11:2. ఇచ్చట యెహోవా ఆత్మ జ్ఞాన వివేకములుగల ఆత్మయనియు ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మయనియు, తెలివిని యెహోవా యెడల భయభక్తులు పుట్టించు ఆత్మయనియు వివరించబడినది.

**7. మహిమా స్వరూపియగు ఆత్మ :** 1 పేతురు 4:14. పరిశుద్ధాత్మ మహిమ స్వరూపియే గాక, తండ్రి కుమారులమహిమను విశ్వాసులకు అనుగ్రహింప జేయును. 2 కొరిం. 3:18.

### 6. లేఖనములలో పరిశుద్ధాత్మను సూచించు అలంకార చిహ్నాములు

పరిశుద్ధాత్మ యొక్క పనిని గూర్చియు, స్వభావమును గూర్చియు అలంకార చిహ్నాముల ద్వారా బహుదివ్యముగా చూపించబడినది.

***1. అగ్ని :*** మత్త 3:11; లూకా 12:49; అపో. 2:3. అగ్ని పరిశుద్ధాత్మయొక్క శుద్ధిచేయు శక్తిని పవిత్రీకరణశక్తిని తెలుపుచున్నది.

***2. గాలి :*** యోహాను 3:8. అపో. 2:2. గాలి లేక ఊపిరి అని గ్రీకు భాషలో అర్థం. ఈ చిహ్నాం పరిశుద్ధాత్మ యొక్క అగోచరత్వమును, మహాత్తరమైన శక్తిని సూచించుచున్నది. పరిశుద్ధాత్మ పనిచేయు నిగూఢ విధానమును గూడా సూచించుచున్నది.

***3. నీళ్ళు :*** యోహా 7:38,39; 3:5; తీతు 3:5. ఈ చిహ్నాం పరిశుద్ధాత్మ పవిత్రపర్చు వాడనియు, అలసట దీర్చు వాడనియు, జీవమునిచ్చు వాడనియు, ఫలం దయచేయువాడనియు తెలుపుచున్నది.

***4. ముద్ర :*** ఎఫె 1:13, 4:30, 2 కొరిం1:22. ఇతడు దేవుని బిడ్డయనుటకు సాక్ష్యముగా పునర్జన్మము పొందిన పరిశుద్ధుని మీద వేయబడు దేవుని గురుతే పరిశుద్ధాత్మ యొక్క ముద్రయై యున్నది. క్రీస్తు రెండవసారి వచ్చునప్పుడు పరిశుద్ధాత్మయొక్క ముద్రగల వారిని మాత్రమే తన స్వకీయ సంపాద్యముగా ఘనపరచి తన యొద్దకు చేర్చుకొనును. ఎఫె 4:30.

***5. తైలము :*** అభిషేకము పరిశుద్ధాత్మను గురించి చెప్పబడిన అభిషేకం. క్రీస్తును గూర్చి వ్రాయబడిన అభిషేకము. లూకా 4:18; అపో. 10:38. 1 యోహా 2:20 లోను 2 కొరిం. 1:21 లోను విశ్వాసిని గురించి అలంకార రూపకముగా వ్రాయబడినది. తైలాభిషేకము ఒక ప్రత్యేక పరిచర్య కొరకైన సమర్పణను తెలుపుచున్నది.

***6. పావురము :*** లూకా 3:32; యోహా 1:32. యేసు క్రీస్తు బాప్తీస్మము పొందిన సందర్భములో పరిశుద్ధాత్మను గూర్చి ఈ మాట (పావురము) చెప్పబడినది. ఈ చిహ్నాము సాధుత్వమును, దయాళుత్వమును, పవిత్రతను, బలిని, సమాధానమును సూచించుచున్నది.

***7. సంచకరువు :*** 2 కొరిం. 1:22. ఎఫె 1:13-14. దేవుడు చేసిన దానిని బట్టియు, చేయుదునని చేసిన వాగ్దానమునుబట్టియు, విశ్వాసి క్రీస్తుకు తన్నుతాను అప్పగించుకొన్నాడు. ఈ చిహ్నాము విశ్వాసి యొక్క నిశ్చయతను తెలుపుచున్నది.

**వచ్చే సంచికలో .........**

**పాతనిబంధన కాలములో పరిశుద్ధాత్మ యొక్క పరిచర్య**

ఈ తరంలో యేసు సాక్షులు

# ఆదర్శం



శ్రీమతి గ్రేస్ విజయ

జోన్, ఇండియానాలో ఒక పట్టణంలో పబ్లిక్ స్కూలులో ఉపాధ్యాయినిగా 25 సుదీర్ఘ సంవత్సరాలు అత్యున్నత ప్రేమపూర్వక సేవలనందించి 1984 సం॥ పదవీవిరమణ కావించింది. ఆమె సామెతలు 31 అధ్యాయంలో అర్హతగల అభినందనలు పొందగల ఉత్తమ ఆదర్శ మహిళ. దేవభక్తిగల స్త్రీ. ఆమెకు విరామ సమయం ఆనందాన్నివ్వలేదు.

ఆమె ఉపాధ్యాయ వృత్తిలో బెల్, బిల్ ధ్యేయాన్ని వ్యతిరేకిస్తూ, పేద విద్యార్థులు, చదువుపట్ల ఆసక్తి లేని తుంటరి విధ్యార్థులపై తీసికొనే శ్రద్ధ ఆ ప్రాంతంలో తల్లిదండ్రులకు ఎంతగానో ఆలంబనగా ఉపయోగయుక్తంగా ఉండడంవల్ల ఆమెను మరువని వారులేరు. స్టేట్‌లో ఉత్తమ ఉపాధ్యాయినిగా పలువురి ప్రశంసలూ, వేదికపై అభినందన సభలూ, శాలువాలు చప్పట్లు ఆమెకు తృప్తినివ్వలేదు. ఎందరో అభాగ్యులకు తనకు తోచిన సేవలనందించాలనే ఆశతో తల్లి దండ్రులు విసిగిపోయిన బిడ్డలు, వితంతువుల సంతతి, త్రాగుబోతులైన తల్లిదండ్రుల ప్రేమకరువైన విద్యార్థులు, ఆర్థిక సహాయము లేనివారిపట్ల జోన్ హృదయం ద్రవించేది. ఎవరూ కోరుకోని వారిని ప్రేమించాలనే క్రీస్తు ప్రేమతో పౌలువలె, "నీదు ప్రేమ నన్ను బలవంతం చేస్తుంది ప్రభూ, ఎన్నికలేనివారిని, నీకు దూరంగా జీవించేవారిని, అర్హతలేని వారిని, వ్యాధిగ్రస్తులను కుష్టువారిను, గ్రుడ్డివారిను నాకిష్టమే, సమర్థుడవు కమ్మని వారిని స్పర్శించి ప్రేమించే ప్రేమ జోన్‌లో పొంగిపొర్లేది.

తన విద్యార్థులకు చేయు బోధలో కల్వరిప్రేమ అపూర్వ ప్రేమ నీ, కడవరకు నిలిచియుండేదనీ, ఎన్నడెన్నడూ మారనిదనీ వీడనిదని బోధించేది.

ఎంత పాపినైనా క్షమించే ప్రేమ. తల్లిదండ్రుల ప్రేమ తాత్కాలికమే నీడలా తిరిగి పోతుంది. కన్న బిడ్డల ప్రేమ భ్రమగా, కలగా మిగిలిపోతుంది. బంధువులప్రేమ, పెత్తనాలు చేస్తూ స్వార్థంతో నిండి, మనమేమి చేస్తే దానికి ప్రతిగా కండిషనుతో నిండి ఉంటుంది. వెలుగుచున్న ప్రేమ దీపానికి నూనెలేక ఆరిపోయినట్లు మన డబ్బు సహాయ సహకారాలు లేనిచో ఆగిపోతుంది.

జీవిత భాగస్వామి అని భ్రమిస్తే కట్టుబానిసగా సేవలందించే యంత్రంగా అవసరాలకు ఆసరాగా ఉపయోగించుకొనే ప్రేమ, వికసించిన ప్రేమపుష్పంగా జీవితం మధురాతి మధురం అని పాట పాడేవరకే ఉండి పాట ఆగగానే, కాలము గడిచేకొద్దీ వాడిపోయే ప్రేమ మిగులుతుంది. అనుభవాలలో తెలుస్తుంది. జీవిత సత్యాలన్నీ వివరిస్తూ బోధించేది.

1. **Be Joyful always : ఆనందంగా జీవించండి.**



నెహెమ్యా 8:10 మీరు దుఃఖపడకుడి. యెహోవాయందు ఆనందించుటవలన మీరు బలమొందుదురు.

2. **Guard your heart : హృదయాలోచనలకు కావలి ఉండాలి.**

   సామెతలు 4:23 హృదయమును భద్రముగా కాపాడుకొనుము.

3. **Declare Blessing : దేవుని సన్నిధికాంతి నీకు అండగా ఉందని ఆశీర్వాదాన్ని ప్రకటించు.**

   సంఖ్యా 6:23-26 దేవుడు తన సన్నిధికాంతి ఉదయింపజేసి, సమాధానంతో నింపుతారు. ఆయన నామము పలుకుటచే ఆశీర్వాదము పొందగలము.

4. **Live a blanced life : సమదృష్టిగల జీవితం కావాలి.**

   సామెతలు 4:25 నీ కనుదృష్టి సూటిగా ఉండాలి. అటు ఇటు చూడక సరిగా నుండాలి.

5. **Forget fue past hurts : గత జీవిత గాయాలు మర్చిపోవాలి.**

   ఎఫెసి 4:31 సమస్తమైన ద్వేషము, కోపము, క్రోధము, అల్లరి, దూషణ సకలవైన దుష్టత్వము మీరు విసర్జించుడి.

6. **Focus of the future : ఉత్తమ భవిష్యత్తుకై కాంక్షించు**

   హెబ్రీ 10:35 ధైర్యము విడిచిపెట్టకుడి, ప్రతి ఫలముగా గొప్ప బహుమానము కల్గును.

6. **Overcome opposition : అడ్డంకుల నెదుర్కోవాలి.**

   1కొరథి 16:9 ఎదురించు వారు నీకున్నారు.

   హెబ్రీ 12:1 సుళువుగా చిక్కుల పెట్టుపాపములను విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తను చూస్తూ ఓపిగ్గ పరిగెత్తాలి.

7. **Develop a oustroration mentality** : మీ దేవుడైన యెహోవా నామమును స్తుతించునట్లు నేనుపంపిన మిడుతలును, గొంగళిపురుగులును అను నా మహాసైన్యం తినివేసిన పంటను మీకు మరలా నిత్తును. కోల్పోయిన ఆశీర్వాదం దేవుడు తప్పక యిస్తారని నమ్మాలి.

8. **Expect favour : దైవానుగ్రహానికై నిరీక్షించాలి.**

   యదార్థముగ ప్రవర్తించువారికి యోవేలు చేయక మానడు. మేలు చేయు దేవుడు సహాయకుడని నమ్మాలి.

9. **Feed your faith : విశ్వాసాన్ని పోషించాలి. అనగా పెంపొందించుకోవాలి.**

   1యోహాను 5:4 లోకము జయించిన విజయము మన విశ్వాసమే.

   విశ్వానాన్ని పోషించి బలపర్చి నిరీక్షించాలి.

10. **Live by the spirit : పరిశుద్ధాత్మ నడిపింపుతో జీవించాలి.**

    గలతి 5:16 ఆత్మనుసారంగా నడుచుకోవాలి. ఆంతర్యములో స్వరాన్ని వినాలి.

జోన్ విలువైన జీవిత పాఠకులు దైవ వాక్యానుసారంగా ఉంటూ ఉత్తమ

ఫలితాలనిచ్చేవి భక్తుల త్యాగ జీవితాలు ఆసక్తికరంగా కథల రూపంగా వివరించేది.

జోన్ మనుమ సంతతి తరుచుగా వాళ్ళ అమ్మమ్మ లేదా నానమ్మతో" వృద్ధాప్యంలో యింకా విద్యార్థుల ప్రగతికోసం తాపత్రయాలన్నీ ఎందుకు? విశ్రాంతి తీసికో, డబ్బులు నీకు అవసరాలన్నిటకి పెన్షన్ ఉంది. దాచుకున్న సొమ్ముంది. అది చాలదా?" అనేవారు.

జోన్ తన ఆలోచనలన్నీ కార్యచరణగా 1995లో తన ఆస్తినంతా వెచ్చించి మూడు గదులున్న ఎఱ్ఱయిటుకల యిల్లు (**Aslan learning center**) అస్లాన్ విద్యాలయము అనే పేరున స్థాపించింది. తెగిన పటాలా, చింపిన విస్తరగా ఉన్న విద్యార్థులనాహ్వానించిందిజ కొందరైనా ఆదరించబడి పోషింపబడి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడి సమాజానికి చేయూతనివ్వాలనే తపన అన్ని పత్రికలలో ప్రకటనలిచ్చింది. తన స్వంత డబ్బుతో ఎంరినో సంప్రదించి తక్కువ ఖరీదునకు లభించే పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్ళు, స్కూలు సంచులు కొనిపెట్టింది. జోన్ పాఠశాలలో ప్రవేశించిన యిద్దరిలో ఒకరు పెండ్లికాని తల్లి మరొకరు స్కూలు నుండి బహిష్కరించబడిన బాలుడు.

జోన్ ప్రారంభించిన కొన్ని నెలలలోనే మరెందరో చేరారు. ఆమె అనిర్వచనీయమైన మాతృమమతానురాగాలతో ఉత్తమ విద్యనభ్యసించి దైవ భక్తితో కొత్త భావాలతో నవ సమాజ నిర్మాతలము మేమేనని గర్వపడేలా నిలిచారు. నేటికి 10 సంవత్సరాల కాలం వృద్ధాప్యంలో జోన్ చేసే పవిత్ర సేవాకార్యక్రమంలో ఒకటవ తరగతి నుండి 15 సంవత్సరంలోపు పిల్లలెందరో ఉన్నారు. ఆమెకు అధికారయుతంగా గవర్నమెంటు వారి గ్రాంటు లేదు. ఎవరో బహుమతిగా అందించిన ఫోటోకాపీ యంత్రం మాత్రమే ఉంది.

ఒక్కొక్క విద్యార్థికి 150 డాలర్లు నెల జీతంగా తీసికొనేది. ఆ సొమ్ము చెల్లించలేనివారికి ఉచితంగానే భరించేది. ఎవరినీ పొమ్మని పంపించేదికాదు. చదవడం, సోషల్, సైన్సు, లెక్కఉ ఇంగ్లీషుతోపాటు దైవ గ్రంధంలో కీర్తనలు 1,23,91, పది ఆజ్ఞలు 1 కోరింధి 13 అధ్యాయము తప్పక నేర్చుకొని తీరాలి. ప్రార్థన నిత్యావసరంగా ఉండేది.

జేన్ తన ఉపాద్యాయ వృత్తిలో నివసించి బాధించిన ఒకే వ్యక్తి తుఫాను (**storm**)పేరే స్ట్రామ్ అని పెట్టారు. 19 సంవత్సరాల వయస్సులో తల్లిదండ్రులు విసిరిపారేసిన వ్యర్ధ వ్యక్తిగా ఆశ్రయము చేరాడు. జేన్ ఆప్యాయంగా ఒడిలో చేర్చు కొని ఆదరించేది.

మట్టిలో మాణిక్యానివి నీవే బాబూ, అని అభినందిస్తూ, ప్రోత్సహిస్తూ బుజ్జగించి పాఠాలు బోధించేది ప్రార్థించడం నేర్పేది.

తుఫాను పేర ఒక పద్యముండేదని జోన్, అది కేవలము తుఫాను కొరకే వ్రాసారా? అని ప్రశంసించేది.

ప్రేమ, దయ, గుర్తింపు కరువైన ఆ కుర్రాడు జోన్ అంటే పంచప్రాణాలుగా ప్రేమతో వెలిగేవాడు. ఆమె చెప్పింది చేసేవాడు. విధేయతతో విద్యనభ్యసించి ప్రముఖ లాయరుగా పేరు ప్రతిష్టలనందుకున్నాడు. అభినంధన సభలో తన గురువైన జేన్‌ను సన్మానించాడు. విద్యయొక్క ప్రాముఖ్యత జేన్ తెలిపినంత వివరంగా, ఏ ఉపాధ్యాయినీ

**(మితగా 12 పేజీలో)**



యెడతెగక ప్రార్థన చేయుడి.

# ప్రార్థన వేదిక

**1.బి. మేరికమల- విశాఖపట్నం**
మనమరాలి ఆరోగ్యం(కామెర్లు)కోసం

**2.డి.పి. ఎలిజబెత్ రాణి- ఆర్.టి.పి.పి**
చిన్నతమ్ముని ఉద్యోగం కోసం

**3. యం. సుంద్రరావు- హైదారాబాద్**
మా కుటుంబము కోసం

**4.యల్. మేరిభారతి- అమరావతి**
అభిలాష్ చదువు, ఆరోగ్యం కొరకు

**5.ఎ. స్తోత్రదానము- రాజమండ్రి**
యౌవనస్థులైన మనుమల కోసం

**6.ఆర్.జి.సుశీల ఆంద్రూస్- చిత్తూరుజిల్లా**
కుటుంబ ఆదరణ కోసం

**7.ఎ. ఫ్లారెన్స్ డేవిడ్- కాకినాడ**
మా బిడ్డల ఆత్మ రక్షణ కోసం

**8.బి. క్రిష్టోఫర్- ఆనంతపురం జిల్లా**
**మా** కుటుంబము కోసం

**9.పి. జాన్‌రాజు- ఏలూరు**
నా భార్య, బిడ్డల కోసం

**10.డి.పి. రాజు- హైదారాబాద్**
మార్బల్ ఫ్లోరింగ్ వర్క్స్ కోసం

**11.పి.జె.కె.వినతి - ఎడ్లపాడు మం॥**
కుమారుల ఉద్యోగం, వివాహల కోసం

**12.ఎ.శాంతకుమార్ - చిత్తూరుజిల్లా**
కుటుంబ సంక్షేమం కోసం

13.**బి. జయప్రకాష్- జనగం**
కుటుంబసభ్యుల కోసం

**14.జె.దెబోరా- సికింద్రాబాద్**
కుటుంబసభ్యుల రక్షణ కోసం

**15. యం. సుశీలమ్మ- భూపతిపల్లె**
రాణి ఆరోగ్యం కొరకు

**16.జె. విశ్వానాధశాస్త్రి- కర్నాటక**
భార్య, పిల్లల రక్షణ కోసం

**17.సుమలత- రంగారెడ్డిజిల్లా**
బాబు ఆరోగ్యం కోసం

**18.జి.యం.సంజయ్‌కుమార్-ధవళేశ్వరము**
**నా ఉద్యోగం, వివాహం కోసం**

**19.కె.శారాదేవి-యెడ్లపాడు**
మా పిల్లల ఉద్యోగాల కోసం

***20.జి.యస్. సునీతకుమారి-బద్వేల్***
నా ఉద్యోగం కోసం

***21.ఎస్. రవికుమార్- ఖర్గాపూర్***
మా పిల్లల చదువుల కొరకు

***22.ఎస్. సుగుణమ్మ- యర్రగుంట్ల***
నా ఆరోగ్యం కోసం

**23.డి.ఎస్. ఇశ్రాయేలు-బళ్ళారి**
కుటుంబ ఆరోగ్యం కోసం

**24.యం. బాలబ్బాయి-వై.రామవరం పోస్టు**
కుమారుని ఉర్యోగం కోసం

**25.టి. విజయలక్ష్మి- మదనపల్లె**
నా ఉద్యోగం, ఆత్మీయజీవితం కోసం

**26.కె.జె. లూథర్‌పాల్- గుంటూరు**
మా కుటుంబము కోసం

**27.పి.మేరివిరజ- బాపట్ల**
**నా ఉద్యోగం, వివాహం కోసం**

**28.యాని జోసఫ్- విశాఖపట్నం**
**నా బిడ్డల రక్షణ, ఆరోగ్యం,చదువుల కోసం**

**29.ఎస్.డి. హేమలత రాజేశ్వరి-ప్రొద్దుటూరు**
నా ఆరోగ్యం (పక్షవాతం) కోసం

**30.బి. జీవరత్నం- శ్రీకాకుళం**
**మా కుటుంబ ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం**

## శరీర అవయవాలను క్రైస్తవ విశ్వాసులు దానం చెయ్యొచ్చా?

*__చేయకూడదు__, అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చిన వారు*

**సోదరి జెస్సీ, విశాఖపట్టణం**

మనదికానిది దానం చేసే హక్కు మనకు లేదు.అది వాక్య విరుద్ధము. కీర్త 119.73 నీ చేతులు నన్ను నిర్మించెను. ఆది 1.26 మన స్వరూపమందు, మన పోలిక చొప్పున నరులను చేయుదము. యోబు 10.8 నీ హస్తములు నాకు అవయవ నిర్మాణము చేసి రూపించెను. కీర్తన 100.3 ఆయనే మనలను పుట్టించెను. మనము ఆయన వారము. ఎఫెసి 2.10 మనము ఆయన చేసినపనియై యున్నాము. యెష 64.8 మేమందరము నీ చేతి పనియై యున్నాము. 1 కొరి 3.16-17 మీరు దేవుని ఆలయమై యున్నారు. మీ దేహములు క్రీస్తు అవయములు. మీరు విలువపెట్టి కొనబడిన వారు. మీ దేహములతో దేవుని మహిమ పరుచుడి. 2 కొరింథి 6.18 మనము జీవముగల దేవుని ఆలయమైయున్నాము.

దేహదానమనేది పునరుత్తానమునందు నమ్మకములేని వారు కీర్తి దాహంతో చేసే లోకసంబంధమైన ఆలోచన. క్రైస్తవ విశ్వాసులకు ఇది తగదు. మన తల వెంట్రుకల లెక్కకూడా ప్రభువుకు తెలుసు. వాక్యప్రకారం ఒక విశ్వాని అన్యదేవతల పేర్లు కలిగియుండటం కూడా సరైన విషయం కాదు. నిర్గ 33.17 "నీ పేరును బట్టి నిన్ను ఎరుగుదును". వాక్యానుసారము గా జీవించటానికి స్పందన సాయపడాలి.

*__చేయవచ్చు__, అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చిన వారు*

**సోదరి వివేకవతి, విశాఖపట్టణం**

1 పేతురు 1.29 మనము క్షయబీజము నుండి గాక శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యమువలని అక్షయ బీజమునుండి పుట్టిన వారము. హెబ్రీ 1.3 విశ్వాసమను నది అదృశ్యమైయున్నవి.

మానవులు రెండు విధాలు. 1) పకృతి సంబంధులు 2) ఆత్మ సంబంధులు. క్రీస్తునందున్న వారు నూతన సృష్టి 2 కొరి 5.18. మొదటి మనుష్యుడు జీవించు ప్రాణి, కడపటి మనుష్యుడు జీవింపజేయు ఆత్మ. 1 కొరి 15.45. ఈ శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా, ఘనహీనమైనదిగా విత్తబడి మహిమగలదిగా పకృతిసంబంధమైనదిగా విత్తబడి ఆత్మ సంబధమైనదిగా లేపబడును. రక్తమాంస ములు దేవుని రాజ్యమును స్వతంత్రించు కొనలేవు. 1 కొరి 15.50. మర్త్యమైన ఈ శరీరము అమర్త్యతను ధరించు కొనును. కొరింధి 10.24 తనకొరకే గాక ఎదుటి వాని కొరకు మేలుచేయచూచుకొన వలెను.

అవయవ దానమనేది ప్రార్థించి ఎవరికి వారు తీసుకోవాల్సిన నిర్ణయం. అవయవ దాతలు కావటం తప్పులేదు, కావాలని బలవంతము లేదని పైన తెలియజేసి వాక్య భాగాల ప్రకారం నా అభిప్రాయాన్ని తెలియ చేస్తున్నాను.

**__శ్రీమతి సునందయేసుపాదం, మదనపల్లి__**

మార్కు 12.24 మృతులలోనుండి లేచునపుడు పరమందు దూతలవలె ఉందురు. మార్కు 10.43-47 అన్నిఅవయవములు కలిగి నరకములోనికి పోవుటకంటే అంగహీనుడవై జీవములో ప్రవేశించుట మేలు అని ప్రభువు చెప్పుట ద్వారా పరలోక జీవితానికి అవయము ల ప్రాముఖ్యతలేదు. మారుమనస్సు అనుభవం ముఖ్యం. మట్టిలో కలిసిపోయే ఈ శరీర అవయవాలు మరోకరికి ఉపయోగపడతా యంటే దానం చేయటంలో తప్పులేదని నా అభిప్రాయము.

*(చాలామంది ఈ చర్చలో పాల్గొన్నారు. మరికొన్ని అభిప్రాయాలు వచ్చే సంచికలో ప్రచురిస్తాము. మీ అభిప్రాయాలు 10 లైన్లకు మించరాదు. వాక్యానుసారంగాఉండాలి)*



## సెప్టెంబరు గళ్ల నుడి కట్టు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ❀ | 3 | | 4 | ❀ | ❀ | ❀ |
| | ❀ | 5 | | | ❀ | 6 | 7 | ❀ | 8 |
| 9 | | | ❀ | ❀ | 10 | | | | |
| | ❀ | ❀ | 11 | | | ❀ | 12 | | |
| ❀ | 13 | 14 | | ❀ | 15 | 16 | | ❀ | ❀ |
| 17 | | | | ❀ | ❀ | | ❀ | 18 | |
| | ❀ | | ❀ | 19 | 20 | | ❀ | | ❀ |
| 21 | 22 | ❀ | 23 | | | ❀ | 24 | | 25 |
| 26 | | | | | ❀ | 27 | | | |
| 28 | | ❀ | | ❀ | ❀ | 29 | | | |

**సూచనలు:**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.క. లోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరింపబడవు.
2. పూర్తిచేసిన గ.ను.క ఈ నెల 20 లోపు మాకందేటట్లు పంపాలి. **ఇతర రాష్ట్రాలనుండి పంపేవారు స్పందన మీకు అందిన వెంటనే గనుక పూర్తిచేసి పంపండి. ఆ తరువాతి నెలలోనయినా అన్నీ కరెక్టు రాసినవారి పేర్లు ప్రకటిస్తాము.**

పూర్తి చేసి పంపిన వారి పేరు:..................................కోడ్ నెం:.........

**అడ్డం :**

1. - - - గింజ భూమిలో పడి చస్తే విస్తారంగా ఫలిస్తుంది. (యోహాను 12)
3. దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట - - - యోచించుకున్నాడు మోషె. (హెబ్రీ)
5. మూర్ఖులగు ఈ - - - వారికి వేరై రక్షణ పొందుడి (అపోకార్య 2)
6. ఆయన కంఠస్వరము విస్తార జల - - హముల ధ్వని (ప్రకటన) రివర్స్
9. - - - చిందింపకుండా పాపక్షమాపణ కలుగదు.(హెబ్రీ)
10. నేడు మీవినికిడిలో ఈ లేఖనము -----దనివారితో చెప్పసాగెను(లూకా 4)
11. అపవిత్రములైన ము - - - ముచ్చటలను విసర్జించి (1 తిమొతి)
12. పేతురు.... మోకాళ్లూని ప్రార్దనచేసి - - - వైపు తిరిగి తబితా, లెమ్మనగా.... ఆమె లేచి కూర్చుండెను. (అపో 9)
13. ఇంత గొప్ప - - - ను మనము నిర్ల్యక్షము చేసినయెడల ఏలాగు తప్పించు కొందుము (హెబ్రీ)
15. ఇదిగో ఇదే రక్షణ - - - (2 కొరి 6)

17. సాధువైనట్టియు, మృదువైనట్టియునైన - - - - అలంకారముగా ఉండవలెను (1 పేతురు 3) తలకిందులు

18. ప్రాణములతో తప్పించుకొందుమన్న - - బొత్తిగా పోయెను. 'పౌలు' (అపో 27)

19. - - - దేశపు బలమైన వృషభములు నన్ను ఆవరించియున్నవి (కీర్తన 22) 'మొదటి అక్షరానికి దీర్ఘం లేదు'.

21. ఆయన - - ఆయన చేతిలో ఉన్నది (మత్తయి 3)

23. పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో - - - పోవును (2 పేతురు)

24. - - - వస్త్రము త్వరగా తెచ్చి 'తప్పిపోయిన కుమారుని తండ్రి'

26. బెన్యామీనుకు కలిగిన పట్టణాలలో ఐదవది. (యెహోషువ 18)

27. - - - - న ప్రియులారా కూడి రండి. 'సీయోను గీతాలలో రమ్మనుచున్నాడేసు రాజు' అనే పాటలో చివరి వచనం.

28. ను..... చె....

29. ఆకాశమందు నివాసియైన దేవుడు తానే మా - - - ను సఫలము చేయును (నెహెమ్యా 2) నాలుగో అక్షరం 'ము'

**<u>నిలువు</u>**

1. సిలోయములోని ఏమిపడి 18 మంది చనిపోయారు? (లూకా 13)

2. నేను మన - - - లో బహునిష్టగల తెగను అనుసరించి...(పౌలు) అపోకా 26

3. దేవుడు మమ్మును పిలిచియున్నాడని - - నిశ్చయించుకొని... (అపోకార్య 16)

4. తన శరీరములోని ఆ బాధ - - - ఐయైనదని గ్రహించుకొనెను(రక్తస్రావరోగి)

7. నాశనమునకు పోవు ద్వారము వెడల్పును ఆ దారి విశాలము. అనేకులకు అందులో ఏమున్నది? (మత్తయి 7)

8. నిన్ను గొప్ప - - - గా చేసి, నిన్ను ఆశీర్వదించి, నీ నామమును గొప్ప చేయుదును.. (అబ్రాహాముకు దేవుని వాగ్దానము)

10. ఇప్పుడైతే వాడిక్కడ - - - పొందు చున్నాడు(లాజరును గురించి అబ్రాహాము)

11. వారి - - -లను కేవలము అణిచి మాన్పివేసినవాడవగుదువు (సంఖ్యా 17)

13. ప్రభువైన యేసూ - - (ప్రక 22) చివరి అక్షరానికి వత్తులేదు.

14.- - - లో నేను వారిని కాల్చివేయుదు నని మోషే అహరోనులతో చెప్పెను. (సంఖ్యా 16)

16. "నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనే - - -" తోమా అన్నాడు.

17. బబులోను రాజైన నెబుకద్నెజరు మమ్మును మింగివేసేను, మిమ్మును - - - - -. ( యిర్మీయ 51)

18. - - - - నా సింహాసనము (యెషయ66) ఐదో అక్షరం 'ము'

19. యెహోవా - - - వారికి ఐశ్వర్యము. (యెషయ 33)

20. ఎజ్రా 10.38లో ఐదో పేరు.

22. నీ ముఖము - - - కార్చి ఆహారము తిందువు 'ఆదాముకు శాపం'(తలకిందులు)

23. నీతిమంతు- - - నిలుచును (సామె 12)

24. నీవు చేయు - - -ములన్నిటి విషయములో నిన్ను ఆశీర్వదించునట్లు.. (ద్వితీయో 23)

25. నిన్ను మోసిన గర్భమును నీవు కుడిచిన - - -లును ధన్యములైనవి (లూకా 11)


